


# సాగర్ సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌లు

నాగార్జునసాగర్, ప్రభాతవార్త

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జున సాగర్‌ను మంగళవారం నాడు ట్రైనీ ఐఏఎస్ ల బృందం సందర్శించింది. తెలంగాణ దర్శనంలో భాగంగా మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి

2వ పేజీలో..

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 18, జూన్ 2025 16 పేజీలు







## యాదగిరిగుట్ట దేవస్థానంలో..

# ఆలయ ఈఓ వెంకట్రావ్ మార్క్

**బాధ్యతలు తీసుకున్న రోజు నుండి వేగవంత ఆలోచనలు సత్వర నిర్ణయాలు**

**ఇబ్బందులు లేని దర్శనం కోసం సామాన్య భక్తులకు ప్రత్యేక చర్యలు**

**దేవస్థానానికి ఆదాయం పెంపునకు చర్యలు**

భువనగిరి, ప్రభాతవార్త

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఈవో గా మొదటిసారి ఐఏఎస్ అధికారిని ప్రభుత్వం నిర్ణయించగా బాధ్యతలు తీసుకున్న వెంకటరావు మొదటి రోజు నుండే అన్ని విధాల ఆలోచనతో అనేక నిర్ణయాలు తీసుకుని వెంటనే అమలు చేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. దేవస్థానం ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకుంటూ ఆదాయం పెంపుందే మార్గాలు అమలు చేస్తూ సామాన్య భక్తులకు పలు నిర్ణయాలు తీసుకొని వెంటనే అమలు చేశారు. ఆలయ చరిత్రలో

2 లో..



2వ పేజీలో..

# గ్రామపంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు**

భువనగిరి రూరల్ జూన్ 17 ప్రభాతవార్త :

పంచాయతీల అభివృద్ధిలో పలు అంశాలపైపంచాయతీ రాజ్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణాభివృద్ధికి సంబంధించి తొమ్మిది ప్రధాన అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. పేదరికరహిత జీవనోపాధి, ఆరోగ్యకర పంచాయతీ, టీబీ ముక్త గ్రామ పంచాయతీ, త్రాగునీటి సరఫరాలో స్వయం సమృద్ధి, శుభ్రమైన, హరిత, స్వయం సమృద్ధిగల మౌలిక సదుపాయాలు, సామాజికంగా న్యాయంగా రక్షణ, మంచి పాలన కలిగిన పంచాయతీ, మహిళలకు అనుకూలమైన పంచాయతీలను గుర్తించాలని, గ్రామ స్థాయిలో మొత్తం 147 సూచికలుపై శిక్షణతోపాటు, అధికారులకు పంచాయతీ అభివృద్ధి సూచిక అమలు విధానాలపై అవగాహన



# బాసటగా.. భరోసా

**విడతలవారీగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ**

**కొత్త పట్టాలు పొందిన రైతులు దరఖాస్తులు చేసుకునేందుకు నేడు తుది గడువు**

**సరిపడ కేటాయించని యూరియా**


**రైతులకు తప్పని తిప్పలు**

**ఊపందుకుంటున్న వానాకాలం వ్యవసాయ పనులు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మృగశిర కార్తె ప్రవేశించి వారం రోజులు గడిచింది. తొలకరి పలకరించింది. తేలికపాటి వర్షాలు అక్కడక్కడ కురుస్తున్నాయి. ఉష్ణోగ్రతలు తగ్గి వాతావరణం చల్లబడింది. వానాకాలం వ్యవసాయ పనులు రైతులు ప్రారంభించారు. దుక్కులు దున్ని జీలుగ విత్తనాలు చల్లారు. మరో నెల రోజుల్లో నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలో రైతులకు పెట్టుబడి అవసరం. రాష్ట్ర ప్రభుత్వము రైతు భరోసా కింద

2 లో..






# కొత్త అధ్యాయంగా మోత్కూరు నియోజకవర్గం.!?

**భౌగోళిక ప్రాధాన్యం, జనాభా పెరుగుదల**

**అభివృద్ధి వేగం.. రాజకీయ లెక్కల్లో కీలక మలుపు**

**పునర్విభజనలో పురుడుపోసుకోనున్న మోత్కూరు అసెంబ్లీ**

**రాజకీయ ఆశావాహుల్లో చిగురిస్తున్న ఆశ**

2వ పేజీలో..

## యాదగిరిగుట్ట దేవస్థానంలో ఆలయ ఈవో వెంకట్‌రావు మార్క్

(మొదటి పేజీ తరువాయి..)

మొట్టమొదటిసారిగా సిబ్బంది ఉద్యోగుల జర్నలిస్టుల సహకారం సలహాలు స్వీకరించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. రేపు జామున నాలుగు గంటలకు ఆకస్మిక తనిఖీలు, అకస్మాత్తుగా సందర్శనలు చేసిన మొదటి ఆలయ అధికారిగా భక్తుల మన్ననలు పొందారు. ఏప్రిల్ 27వ తేదీన యాదగిరిగుట్ట దేవస్థానం ఈవోగా వెంకట్ రావు బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి తీసుకున్న ప్రతి నిర్ణయం అటు భక్తులకు ఇటు ఉద్యోగులకు సంతోషాన్ని కలిగించే విధంగా ఉండటమే కాకుండా ఆదాయ పెంపుకు దోహద పడుతున్నాయి. గత నెల మే 17వ తేదీన సత్యనారాయణ స్వామి వ్రత పూజలు జరుపుకునే దంపతులకు ఏసీ ఏర్పాటుతోపాటు రవ్వ ప్రసాద సామాగ్రి అందించాలని శేష వస్త్రం కనుము కూడా దేవస్థానం నుండి ఇచ్చి గౌరవించాలని నిర్ణయము తీసుకున్నారు. వ్రత పూజలు చేసుకునే దంపతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 25వ తేదీన వేకువజామున నాలుగు గంటలకే కొండపైకి చేరుకున్న ఆలయ ఈవో మాడవీధులను పరిశీలించడంతోపాటు పలుచోట్ల పరిస్థితిని గమనించి 4: 30 గంటల వరకు పూర్తిగా శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు భక్తులతో మాట్లాడారు. అభిషేక దర్శనంలో పాల్గొనే భక్తులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. మే 31వ తేదీన రాత్రి 11 గంటల తిరువీధిలోని భక్తులతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఉద్యోగులు సిబ్బందుల పనితీరు పరిశీలించారు. మడ వీధులు దేవాలయ పరిసరాలను పరిశీలించి శానిటేషన్ మరింత చక్కగా చేయాలని పూర్తిగా శుభ్రంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రసాద తయారీశాల నుండి చింతపండు చోరీ అయిన దృష్ట్యా జూన్ 1వ, తేదీన సౌలభ్యం దృష్ట్యా సిబ్బంది విధులలో భారీ మార్పులు చేశారు 12 మంది ఉద్యోగుల సిబ్బంది ఏఈఓ సూపరిండెంట్ ఇతర ఉద్యోగులను బదిలీలు చేశారు. అద్దె గదులను తనిఖీ చేసి భక్తులే ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని మైనర్ రిపేర్లను అన్ని వెంటనే పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరు ఉద్యోగులను ఆదేశించారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి ఉద్యోగులకు, అధికారులకు దిశ నిర్దేశాలు చేసే ఉపన్యాసం చేశారు. జూన్ 4వ తేదీన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జిల్లా కలెక్టర్, ఇద్దరు జేసీలతో ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. పలు నిర్ణయాలు తీసుకున్నారు. జూన్ 7వ తేదీన యూలేన్ భక్తులతో మాట్లాడిన ఈవో వెంకట్రావు నిత్యం మంచినీళ్లు అందజేయాలని, శని ఆదివారాల్లో మజ్జిగ పంపిణీ చేయాలని అమలు చేశారు. ఆదాయాన్ని పెంచే విధంగా భక్తులకు నోటుపాట్లు లేకుండా అవసరమైన టెండర్లను భారీ స్థాయిలో ఆహ్వానించారు. ఈనెల 12వ తేదీన 12 అంశాలను నిర్ణయిస్తూ చారిత్రాత్మక ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం చేయించుకునే భక్తులకు శేష వస్త్రాలుగా ఎలా కనుము అందజేయాలని, శ్రీ స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు సులభంగా నియమాలు అర్థం కావడానికి ప్రతి సర్కిల్ కు ఒక పేరు నిర్ణయిస్తున్నట్లు పేర్కొన్నారు వైకుంఠ ద్వారం వద్ద గల సర్కిల్ రోడ్డుకు శ్రీ అభయాంజనేయ సర్కిల్ గా తర్వాత వచ్చే సర్కిల్ కు గరుడ సర్కిల్ గా కొండపైకి వెళ్లే సర్కిల్ కు రామానుజ సర్కిల్ గా మల్లాపురం వెళ్లే దారిలో గల సర్కిల్ కి యాదర్శి సర్కిల్ గా నామకరణం చేస్తూ ఆ సర్కిల్లో విగ్రహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మే 28వ తేదీన జరిగిన చింతపండు చోరీ విషయంలో విచారణ సూచనలు చర్యల నిమిత్తం ఉన్నత స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటు చేయుటకు ఉత్తర్వులు జారీ చేశారు. దర్శనానికి వచ్చే భక్తుల సౌలభ్యం దృష్ట్యా క్యూ లైన్ లలో ప్రతిరోజు మంచినీటి ఏర్పాటు చేయాలని ప్రతి శని ఆదివారములో బట్టర్ మిల్క్ సరఫరా చేయాలని తెలిపారు ఎఫ్ సి ఎఫ్, హోంగార్డు సిబ్బంది సంఖ్యను పెంచుతూ ఆలయ భద్రత కట్టుదిట్టం చేసేందుకు చర్యలు తీసుకున్నారు. కాలే భద్రత దృష్ట్యా ఆలయ పరిసర ప్రాంతంలో ఆధునిక సాఫ్ట్వేర్ తో సీసీ కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేయచు భద్రత పర్యవేక్షణ చేపట్టారు. లీజుల విభాగంలో పెండింగ్లో ఉన్న టెండర్లు అన్నింటిని నిర్వహించేందుకు తీర్మానం చేశారు. బ్యాటరీ వాహనంల సంఖ్యను రెట్టింపు చేసేందుకు ఈవో ఉత్తర్వులు జారీ చేశారు. భక్తుల సౌకర్యం కోసం ఆలయ పరిసర ప్రాంతాల్లో నేమ్ బోర్డు సైన్ బోర్డులను ఏర్పాటు చేసేందుకు కొండపైకి వచ్చే ఘాట్ రోడ్డుకు ఇరువైపులా శ్లోకాలు కీర్తనలు వ్రాయించుటకు చర్యలు తీసుకున్నారు. భక్తుల సౌకర్యం కోసం పలు ప్రధానమైన స్థలాలలో ఆరు చోట్ల సలహా బాక్స్ లను ఏర్పాటు చేశారు. దేవస్థాన పరిసర ప్రాంతంలో పరిశుభ్రత ప్రమాణాలను పెంపొందిస్తూ అత్యంత శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు ఈ వో ఉత్తర్వులలో పేర్కొన్నారు. తిరుపతి తరహాలో దర్శనం చేసుకున్న ప్రతి భక్తునికి రోజు పులిహోర ప్రసాదం ప్రతి శనివారం లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నారు. ఈ. ఓ గా బాధ్యతలు చేపట్టి 50 రోజులలోనే యాదగిరిగుట్ట క్షేత్రంలో భారీ స్థాయి మార్పులు చర్యలు నిర్ణయాలు కనిపించడంతో భక్తులు ఎనలేని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## బాసటగా భరోసా

(మొదటి పేజీ తరువాయి..)

రైతుల ఖాతాల్లో ఎకరానికి 6000 రూపాయలు ఈనెల 16న జమ చేసింది. ముందుగా రెండు ఎకరాలు కలిగిన రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పైకాన్ని ఖాతాల్లో జమ చేసింది. విడతల వారీగా పైకాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వము, వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వ్యవసాయ పనులు ముమ్మరం కావడంతో ప్రభుత్వము విడుదల చేసిన రైతు భరోసా పైకం రైతులకు బాసటగా నిలిచింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రెండు ఎకరాలు కలిగిన రైతులకు రైతు భరోసా పైకం ఖాతాల్లో జమ అయ్యాయి. సూర్యాపేట జిల్లాలో రెండు ఎకరాలు భూమి కలిగిన రైతులు 1,11,752 మంది ఉన్నారు. వారందరికీ పెట్టుబడి సాయం ఖాతాల్లో జమ చేశారు. ఆ తర్వాత ఐదు ఎకరాలు భూమి కలిగిన రైతులకు పెట్టుబడి సాయాన్ని ఖాతాల్లో జమ చేయనున్నారు. అదేవిధంగా ఈనెల 5 లోపు కొత్తగా వ్యవసాయ భూములకు పట్టాలు పొందిన రైతులకు రైతు భరోసా వర్తింపజేసేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. వీరంతా ఈనెల 18 లోపు దరఖాస్తులు చేసుకోవాలి. దరఖాస్తుల గడువు పూర్తి అయిన తర్వాత విచారణ జరిపి అర్హులైన రైతులందరికీ రైతు భరోసా వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటున్నారు. గడచిన యాసంగిలో జిల్లాలో 2,44,423 మంది రైతులకు 227.44 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశారు. జిల్లాలో 6.19 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అనర్హులను గుర్తించి అర్హులకు రైతు భరోసా అందేలా చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే. సూర్యాపేట జిల్లాలో 5,043 మంది రైతులు కొత్తగా పట్టాలు పొందారు. వీరి వివరాలను సీసీఎల్ఏ అధికారులు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు జాబితాలను పంపారు. కొత్తగా పట్టాలు పొందిన వారికి కూడా రైతు భరోసా వర్తింపజేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. బ్యాంకుల వివరాలు ఇవ్వని రైతులను గుర్తించి వారి నుంచి వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు సేకరిస్తున్నారు. వివరాలు ఇవ్వకపోవడంతో రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమ కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే వ్యవసాయ శాఖ అధికారులు తప్పులు జరగకుండా పరిశీలించి రైతు భరోసా అందేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో అర్హత ఉండి బ్యాంకు వివరాలు అందజేయని రైతులు సుమారు 800 నుంచి 900 మంది వరకు ఉన్నట్లు సమాచారం. ఇక జిల్లాలో వ్యవసాయ పనులు ముమ్మరం కానున్నాయి. రైతులకు విత్తనాలు, ఎరువులు సరిపడా అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. యూరియా వాడకాన్ని తగ్గించేలా కేంద్ర ప్రభు త్వము చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే యూరియా కేటాయింపులు కోత విధించింది. సూర్యాపేట జిల్లాలో వానాకాలం సాగు చేసే పంటలన్నింటికీ 60, 731 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటివరకు 28,256 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. రైతులకు అందుబాటులో ఉంచారు. ఇంకా 60,731 మెట్రిక్ టన్నుల యూరియా రావలసి ఉంది. అయితే యూరియా రైతులకు పంపిణీ చేసే విషయంలో వ్యవసాయ శాఖ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. డీలర్లకు కొత్త ఈపాస్ యంత్రాలను అందజేశారు. యూరియా కొనుగోలు చేసుకునే రైతులు తమ సెల్ ఫోన్ కు వచ్చిన ఓటీపీని డీలర్ కు చెప్పాలి. లేనిపక్షంలో వేలిముద్ర వేయడం ద్వారా యూరియా తదితర ఎరువులు కొనాల్సి ఉంటుంది. యూరియా పక్కదారి పట్టకుండా ఉండేందుకు రాయితీతో అందిస్తున్నందున సక్రమంగా వినియోగం జరిగేలా కేంద్ర ప్రభుత్వము పకడ్బందీ చర్యలు చేపట్టింది. అంతేకాకుండా నీమ్ కోటెడ్ యూరియాను ప్రభుత్వము అందుబాటులోకి తెచ్చి వినియోగించేలా చర్యలు చేపట్టింది. అధికంగా యూరియా వాడడంతో రైతులు నష్టపోతున్నారు. యూరియా వాడకంలో పాటించాల్సిన మెలకువలను కూడా రైతులకు వివరిస్తున్నారు. కాంప్లెక్స్ చెరువుల్లో నత్రజని ఉన్నం దున యూరియాను మరి ఎక్కువగా కలిపి వాడ కూడదని శాస్త్రవేత్తలు అధికారులు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వము సరిపడా యూరియా జిల్లాకు కేటాయించాలని కోరుతు న్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కేటాయించే యూరియాలో కోత విధించింది. వానాకాలం పంటల సాగు కార్యాచరణ వ్యవసాయ శాఖ అధికారులు రూపొందించారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 6,17,480 ఎకరాలలో వివిధ పంటలు సాగు లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో వరి 4,85,125 ఎకరాలు సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణ యించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కూడా అధికారులు వానాకాలం పంటల సాగు అంచనా కార్యాచరణ రూపొందించి సిద్ధంగా ఉంచారు. రైతు భరోసా పైకం రైతుల ఖాతాల్లో జమ చేయడం ప్రారంభం కావడంతో ఇక వ్యవసాయ పనులు మరింత ఊపందుకోనున్నాయి.

## సాగర్ సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌లు

(మొదటి పేజీ తరువాయి..)

సంస్థలో శిక్షణ పొందుతున్న తెలంగాణ రాష్ట్రానికి కేటాయించబడిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు జిల్లా శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాగార్జున సాగర్ ను సందర్శించారు. దీనిలో భాగంగా నాగార్జునసాగర్ బుద్ధవనం చేరుకున్న వీరు మిర్యాలగూడ సబ్ కలెక్టర్, (లోకల్ బాడీస్ )ఇన్చార్జ్ అడిషనల్ కలెక్టర్ నారాయణ అమిత్ తో సమావేశమైనారు. అనంతరం బుద్ధ వనంలోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం బుద్ధ చరితవనం, జాతకవనం, ధ్యానవనం, స్థూప వనం లను సందర్శించి మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా సమావేశ మందిరంలో బుద్ధవనం డాక్యుమెంటరీని వీక్షించిన అనంతరం బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు ట్రైనీ ఐఏఎస్ లకు బుద్ధ వనం బ్రోచర్లతోపాటు, పంచశీల కండువాలను బహుకరించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐఏఎస్ లు మాట్లాడుతూ కృష్ణానది తీరాన నాగార్జునసాగర్ లాంటి ప్రశాంతమైన వాతావరణంలో బుద్ధవనం సందర్శన మరింత ప్రశాంతత కలగజేస్తుందని అభిప్రాయపడ్డారు.

వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం, నాగార్జునకొండ చారిత్రక విశేషాలను, నాగార్జునసాగర్ డ్యాం వివరాలను తెలియజేశారు. వీరితోపాటు తెలంగాణ దర్శన్ డిస్టిక్ ట్రైనింగ్ ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, ప్రోటోకాల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ దండ శ్రీనివాస్ రెడ్డి విజయ విహార్ మేనేజర్ కిరణ్ తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా

(మొదటి పేజీ తరువాయి..)

కల్పించారు. జాతీయ స్థాయిలో మన జిల్లాలలోని గ్రామాలు ముందంజలో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి సునంద , మిషన్ భగీరథ ఈఈ పి. కరుణాకర్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. మనోహర్ , జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు , జిల్లా సివిల్ సప్లై అధికారి డి. హరికృష్ణ , డిఎల్ పిఒ బి. శ్రీకాంత్ రెడ్డి, అన్ని మండలాల ఎంపీడీఓ లు, ఎంపీవో లు పాల్గొన్నారు.

## కొత్త అధ్యాయంగా మోత్కూరు నియోజవకర్గం.!?

భువనగిరి – ప్రభాతవార్త

రాష్ట్ర రాజకీయ పరిమాణాల్లో సమీకరణలు మారిపోతున్న వేళ. కొత్తగా ఏర్పడబోయే అసెంబ్లీ నియొజకవర్గాల్లో మోత్కూరు కీలకంగా నిలవనుంది. అభివృద్ధి వేగం, జనాభా పెరుగుదల, పట్టణీకరణ ఒత్తిడి వంటి అంశాలు మోత్కూరు ప్రాంతానికి ప్రత్యేక ప్రాధాన్యతను తీసుకొచ్చారు. పునర్వ్యవస్తీకరణ దృష్ట్యా రాష్ట్ర ఎన్నికల వ్యవస్థ లోపల ఇది. ప్రభుత్వ, ప్రజా నాయకుల మధ్య చర్చనీయాంశంగా మారింది.

### రాజకీయ లెక్కల్లో మోత్కూరుకు పెరుగుతున్న ప్రాధాన్యత..

2014 తర్వాత తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిణామాలు వేగంగా మారాయి. ఇప్పటికే 119 అసెంబ్లీ స్థానాలను కలిగి ఉన్న రాష్ట్రంలో జనాభా మేరకు కొత్త నియోజకవర్గాల ఏర్పాటు అవసరమవుతుంది. ఈ నేపథ్యంలో 2028 ఎన్నికల నాటికి మోత్కూరు నియొజకవర్గంగా అవతరించేందుకు అన్ని సూచనలు కన్పిస్తున్నాయి. తాజా జనాబా లెక్కల ప్రకారం మోత్కూరు మున్సిపాలిటీతో పాటు పరిసర మండాల్లో జనాభా దాదాపు 2.5 లక్షలకు పైగా ఉంది. ఎన్నికల సంఘం నియమిత ప్రమాణాల ప్రకారం ఓ నియోజకవర్గానికి కావాల్సిన పరిమాణాలకు ఇది దాదాపు సరిపోతుంది. మున్సిపాలిటీ స్థాయి సర్వీసులు, పట్టణ పునరుజ్జీవనం, మౌళిక వసతుల విస్తరణ మోత్కూరు ప్రత్యేకతగా నిలుస్తున్నాయి.

### పట్టణీకరణ దిశగా వేగంగా దూసుకుపోతున్న మోత్కూరు..

గత మూడు సం.రాల్లో రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ, నగర శుభ్రత వంటి మౌళిక సదుపాయాల్లో నాణ్యత పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పట్టణ ప్రగతి, హరితహారం, నగరాభివృద్ధి కార్యక్రమాలు మోత్కూరులో బలంగా అమలౌతున్నాయి. వైద్యం, విద్యా, రవాణా రంగాల్లో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది.

### భౌగోళికంగా కేంద్ర భిందువైన ప్రాంతం

మోత్కూరు యాదాద్రి భువనగిరి జిల్లాలోని కేంద్ర భాగంలో ఉంది. దాని పరిసర గ్రామాలు, మండలాలన్నీ కలిపినప్పుడు ఇది ఒక వృత్తాకార నియొజకవర్గానికి తగిన విధంగా ఉండే భౌగోళిక ఆకృతిని కలిగి ఉంది. అందుకే పునర్విభజన సమయంలో ఇది క్లీన్ కట్ నియోజకవర్గంగా రూపొందించగలిగే అవకాశం ఉంది. రాజకీయ పార్టీలు ముందుగానే లెక్కలు వేసుకుంటున్నాయి.

ఈ ప్రాంతాన్ని తీసుకుని ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, వామపక్షాల పార్టీల నేతలు ప్రచారం, కార్యకర్తల నియామకం, ప్రజా కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. నియోజకవర్గంగా ఏర్పాడితే తాము మొదటి ప్రజా ప్రతినిధులుగా నిలవాలని నాయకుల్లో ఇప్పటికే పోటీ మొదలైంది.

### దశాబ్దాల కలను నెరవేర్చే సమయం దగ్గరలోనే..

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాల విస్తరణ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గత రెండున్నర దశాబ్దాలుగా పట్టువదలక పోరాటం చేస్తూ వచ్చిన మోత్కూరు మండల కేంద్రానికి ప్రత్యేక అసెంబ్లీ నియోజవకర్గంగా మలచాలన్న ప్రజల డిమాండ్ మళ్లీ జోరు మేరకు వినిపిస్తోంది.

### పాలనా వికేంద్రీకరణకు అవసరం..

ప్రస్తుతం ఆలేరు నియోజవకర్గం పరిధిలో ఉన్న గుండాల, ఆత్మకూర్, తుంగతుర్తి నియోజకర్గంలోని అడ్డగూడూరు, మోత్కూరు తదితర మండలాలు పరాపాలనా పరంగా చివరి ప్రాంతాల్లో ఉన్నందున ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావడంలో తడబడుతున్నాయి. మోత్కూరు కేంద్రంగా ప్రత్యేక నియోజవకర్గం ఏర్పడితే స్థానిక పరిపాలనను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు.

### రాజకీయ అవగాహనతో ఉద్యమం..

ప్రస్తుత ఆర్థిక, సామాజిక రాజకీయ దృష్ట్యా మోత్కూరు నియోజవకర్గం ఏర్పాటవడం అనివార్యమని స్థానిక నాయకులు, సామాజిక కార్యకర్తలు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే గ్రామ స్థాయిలో సమావేశాలు, ప్రజాభ్కిరపాయ సేకరణ కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయి. ప్రజలంతా "మా సొంత నియొజకవర్గం కావాలి.. మోత్కూరు కేంద్రంగా అభివృద్ధి సాగాలి" అని నినాదాలు చేస్తున్నారు.

### ప్రజల ఆకాంక్షలు.. పాలనా సౌలభ్యం...

ప్రజల అభిప్రాయం ప్రకారం మోత్కూరు నియోజవకర్గంగా ఏర్పడితే..స్థానిక సమస్యలపై త్వరిత పరిష్కారం, ప్రభుత్వ కార్యాలయాల మరింత సమీకరణ, రైతులకు, వ్యాపారులకు, యువతకు మెరుగైన ప్రాతినిధ్యం లభించే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. మోత్కూరు నియోజకవర్గంగా మారే దిశగా జరుగుతున్న పరిణామాలు ప్రజల ఆశలు రెట్టింపు చేస్తున్నాయి. అధికారిక ప్రకటన ఇంకా వెలువడకపోయినా, ప్రజల్లో కొత్త ఆశలు, నాయకుల్లో కొత్త అవకాశాల తపన స్పష్టంగా కనిపిస్తుంది. ఇది మోత్కూరు రాజకీయ చరిత్రలో ఓ మైలురాయి ఘట్టంగా నిలవవచ్చు. పార్టీల తారతమ్యం లేకుండా ఒక వేదిక ఏర్పాటు చేసుకుని అసెంబ్లీ స్థానాన్ని ఆవిర్భావం చేసుకునేందుకు అఖిలపక్షాల నేతలు అడుగులు వేస్తున్నారు.

# ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

డిఎల్పిఓ శంకర్ నాయక్





**డిండి, జూన్ 17, ప్రభాతవార్త** ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని డిఎల్పిఓ శంకర్ నాయక్ పేర్కొన్నారు. డిండి మండల కేంద్రంలోని ఇంజన్ బావి గ్రామపంచాయతీ స్థలం ఆక్రమణకు గురవుతుందని కొంతమంది జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో మంగళవారం రోజున డివిజనల్ లెవెల్ పంచాయితీ అధికారి శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఇంజన్ బావిని పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొలతలు వేసి బౌండరీ ఫిక్స్ చేసి ఇట్టి స్థలం గ్రామపంచాయతీకి చెందినదని కలర్ వేసి బోర్డు రాపించి పెట్టాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అదేవిధంగా డ్రైనేజీ పై కొంతమంది అక్రమంగా కట్టుకున్నటువంటి వారు డాక్యుమెంట్స్ తో హాజరుకావాలని ఆక్రమణ దారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆక్రమణదారులు వారు కట్టుకున్నటువంటి డ్రైనేజీ క్రింద భాగం గూనలు వేయించి నీటిని వారింటికి 30 మీటర్ల దూరంలో నీరు సాపుగా పోయేలా వారే చర్యలు తీసుకోవాలని, లేనియెడల డ్రైనేజీ పై కట్టినందుకు గాను పంచాయతీ రాజ్ చట్టం సెక్షన్ 64 కింద వాటిని తొలగించడం జరుగుతుందని డిఎల్పి హెచ్చరించారు. అదే విధంగా ఇంజన్ బావి బౌండరీ గోడ వెంబడి డబ్బాలు వేసుకొని కొన్ని ఏళ్ల నుంచి బ్రతుకుతున్నటువంటి వాళ్లకు తాత్కాలికంగా ఇండిపినిటి కి సంబంధించిన వంద రూపాయల బాండ్ పేపర్లో ఎలాంటి యాజమాన్య స్వంత రాసి ఇవ్వకుండా తాత్కాలికంగా ఆరుగురు సాక్షులు సంతకాలతో వాళ్లకు బాండ్ ఇవ్వాలని సూచించారు. రోడ్డు వెంబడి ఉన్న దుకాణ యజమానులు ఎవరైతే వెనక్కి జరిగిన వారు మీటర్ నర ముందుకు జరిగి నిర్మించుకోవాలి లేకపోతే కూల్చి వేయడం జరుగుతుందని దుకాణ యజమానులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జంగయ్య, పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బిజెపి జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి



**కట్టంగూర్, జూన్ 17, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అయిటి పాములలో జరిగిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. 11 సంవత్సరాల మోడీ పాలనలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. ఈ సమావేశం లో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నీలం నాగరాజుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, జిల్లా సీనియర్ నాయకులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్, ప్రధాన కార్యదర్శి బసవోజు వినోద్, ఉపాధ్యక్షులు చెరుకు నాగరాజు, చిలకలు రాములు, పంధుల యాదయ్య నర్సింగ్ శుదాకర్ పోలోజు జలేంద్రాచారి, చొక్కల చరణ్, వేముల వెంకట్, పబ్బు ప్రశాంత్, చరములు, నకిరెకంటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ డాక్టర్ కు జీవితకాల సాఫల్య పురస్కారం..

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూన్ 17*




నాగార్జునసాగర్ కు చెందిన డాక్టర్ గారపాటి కిషోర్ రెండు తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ సర్జన్ గా జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. హిల్ కాలనీలో జన్మించిన కిషోర్ పాఠశాల విద్యను స్థానిక ప్రభుత్వ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పూర్తి చేసి కళాశాల విద్యను స్థానికంగానే ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో పూర్తిచేసి మెడిసన్ లో మంచి ర్యాంకుతో డాక్టర్ విద్యను పూర్తి చేసి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ సర్జన్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అతని తండ్రి జోజి స్థానికంగా ఒక సాధారణ టైలర్ గా జీవితాన్ని కొనసాగిస్తూ తమ పిల్లలను ఉత్తములుగా తీర్చిదిద్దడంలో తను చేసిన కృషి అంతా ఇంతా కాదు. గ్రామీణ ప్రాంత రోగులకు మెరుగైన వైద్య సేవ లతో పాటు కార్పొరేట్ స్థాయి శస్త్ర చికిత్సలను చేరువ చేసిన డాక్టర్ గారపాటి కిషోర్ కుమార్ కు ఈ అరుదైన పురస్కారం దక్కింది. లక్షల రూపాయల వ్యయమయ్యే వివిధ రకాల శస్త్ర చికిత్సలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందిస్తున్న జనరల్ సర్జన్ కిషోర్ సేవలను గుర్తించి సుమన్ టీవీ హైదరాబాద్ వేదికగా నిర్వహించిన వేడుకల్లో డాక్టర్ గారపాటి కిశోర్ అవార్డును అందుకున్నారు డాక్టర్ కిషోర్ కుపురస్కారం దక్కడంత్తో కురిపిస్తున్నారు

## విద్యార్థులకు బహుమతులు ఎంతో ప్రేరణను ఇస్తాయి

*పెద్దవూర, జూన్ 17 ప్రభాతవార్త*



మండలంలోని చిన్నగూడెం గ్రామానికి చెందిన సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది గంప శేషగిరిరావు తండ్రి కిషన్ రావు జ్ఞాపకార్థం గత 15 సంవత్సరాలుగా ప్రాథమిక పాఠశాలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం అభినందనీయమని ఎంఈఓ తరి రాము అన్నారు. మంగళవారం తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థు లకు, గురుకుల సాధించిన ఏడు మంది విద్యార్థులకు బహు మతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహు మతులు ఎంతో విద్యార్థులకు ప్రేరణ ఇస్తాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తులో మరింత రాణించడానికి ఇవి ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో గంప శ్రీనివాసరావు కందాల భావనా చార్యులు అమృతా రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి నిర్మల విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 19న ద్విచక్ర వాహనాల వేలం

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 17:** హాలియాలోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్లో ఎక్సైజ్ కేసులో సీజ్ చేసిన మూడు ద్విచక్ర వాహనాలకు ఈ నెల 19వ తేదీన సూపరిండెంట్ నల్గొండ వారి ఆధ్వర్యంలో వేలం నిర్వహిస్తున్నట్లు హాలియా ఎక్సైజ్ సీఐ కల్పన మంగళవారం ఒక ప్రకరణలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు 19వ తేదీ ఉదయం 11 గంటలకు ఐదువేల రూపాయలు డిపాజిట్ చేసి పేరు నమోదు చేసుకోవాలని వేలంలో ద్విచక్ర వాహనం పొందలేని వారికి డిపాజిట్ తిరిగి ఇవ్వనున్నట్లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

*మునగాల జూన్ 17 ప్రభాతవార్త*




రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఆకు పాముల శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొమరమండకు చెందిన షేక్. ఇమామ్(20) అనే వ్యక్తి రాత్రి తన స్నేహితుడి బైక్ పై వరంగల్ వెళ్ళడానికి తీసుకొని, కొమరబండ నుంచి వరంగల్ కు వెళుతుండగా మార్గ మధ్యలో ఆకుపాముల గ్రామ శివారులోనే మాంటిసోరి ప్రైమ్ స్కూల్ ఎన్ హెచ్ 65 పై అతి వేగంగా, నిరక్ష్యంగా బండి నడపడం తో అదుపుతప్పి, డివైడర్ కు ఢీకొట్టగా తీవ్రమైన గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఇమామ్ ఏసీ టెక్నీషియన్ గా పనిచేస్తుండేవాడు అని తెలిపారు. మృతుని తండ్రిషేక్ దావూద్ సాహెబ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

ఫోటో 05 కేటీఆర్ జెపిజి

## స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్

*కట్టంగూర్, జూన్ 17, ప్రభాతవార్త*



స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతులకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఎర వేస్తుందని కట్టంగూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్ విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఆయన కట్టంగూర్ లో విలేకరులతో మాట్లాడుతూ రైతుల గోసను పట్టించు కోకుండా మొద్దు నిద్రలోవున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలలు రైతులు ఇబ్బంది పడ్డా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో 4 దఫాల రైతు భరోసాకు ఎగనామం పెట్టాలని, పార్లమెంట్ ఎన్నికల ముందు ఆఖర్లో రైతు బంధు ఇచ్చి ఓట్లు వేయించుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీ నాయకులకే దక్కిందన్నారు. రైతు భరోసాపై కేబినెట్ కమిటీ అంటూ ఏడాది పాటు కాలయాపన చేశారని, ఈ ఏడాది జనవరి 26న రైతుల ఖాతాల్లో టకీ టకీమని పైసలు పడతాయని మోసం చేసిందని కాంగ్రెస్ తీరని ఎండగట్టారు. నేటికీ 25 శాతం కూడా రైతుల ఖాతాల్లో కూడా పడలేదన్నారు. ఇప్పటికైనా రైతులు, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ మోస పూరిత విధానాలను తిప్పిగొడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

## కొత్త పట్టాదారు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

*పెద్దవూర జూన్ 17 ప్రభాతవార్త*

కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన వారు రైతు భరోసా పథకం కోసం ఈనెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని మంగళవారం ఏవో సందీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చలకుర్తి, తుంగతుర్తి, చింతపల్లి శివారు పరిధిలోని రైతులు జూన్ 5, 2025 వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం వచ్చినవారు రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకము, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు ఖాతా జిరాక్స్, మండల వ్యవసాయ కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు.

## నకిరేకల్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే

**ప్రభాతవార్త నకిరేకల్ జూన్ 17**



నకిరేకల్ లయన్స్ క్లబ్ కు 2025.26 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షునిగా నకిరేకల్ వీసిక్స్ వెలుగు పేపర్ సీనియర్ రిపోర్టర్ రేపాల సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారిని మర్యాద పూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కార్యవర్గాన్ని అభినందించి శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో నకిరేకల్ లయన్స్ క్లబ్ పాలకవర్గం గౌరవ సభ్యులు కందాల పాపిరెడ్డి, యాదగిరి రెడ్డి, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## అన్నదానం పుణ్యకార్యం.



*కోదాడ, జూన్ 17, ప్రభాతవార్త:*
చింతా రాజ్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా వారి తల్లిదండ్రులు పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం పుణ్య కార్యమని కోదాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఉత్తమ్ పద్మావతి కాలనీలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చింత కెజ్జమ్మ, శ్రీనివాసరావుల కుమారుడు రాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంలో కేక్ కట్ చేసి పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో రాజ్ కుమార్ చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్తె సహస్ర రాణి, బిజెపి సీనియర్ నాయకురాలు నూనె సులోచన, మాతంగి శైలజ పాస్టర్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



*అనంతగిరి జూన్ 17 ప్రభాత వార్త:*
శాసనసభ్యురాలు నల్లమాద ఉత్తం పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ గింజుపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసి మొక్కలు నాటారు. గింజుపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రజా నాయకురాలు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తన శేషా జీవితంలో ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రంలోనే ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు. విలాసవంతమైన జీవితాన్ని వదిలేసి సాధారణ మహిళా శక్తిగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిషలు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కృషి చేశారని కొనియాడారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న ఉత్తమ్ దంపతులను ప్రజలు ఎప్పుడు మరవరన్నారు. ఈ వేడుకల్లో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు



*చిలుకూరు జూన్ 17 ప్రభాతవార్త*
మ్తండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోదాడ ఎమ్మెల్యే నల్లమాద ఉత్తం పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేకు కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జానకి నగర్ మాజీ సర్పంచ్ బట్టు శ్యామ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదులో ఆమెను కలిసి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయంగా ఎన్నో పదవులను పద్మావతి రెడ్డి అధిరోహించాలని పలువురు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్. కె సొందు కోడారు బాబు వెంకటయ్య కొల్లు నాగయ్య నూక పొంగు మణికంఠ మల్లెపుంగు చిరంజీవి కొండ నరేష్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతిలో హక్కు కల్పించాలి

*నడిగూడెం, జూన్ 17, ప్రభాతవార్త:*



మండలం లోని కరివిరాల గ్రామంలో "భూభారతి" రెవెన్యూ సదస్సు మంగళవారం జరిగింది. దరఖాస్తులను స్వీకరించారు. సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి కరీవిరాల రెవిన్యూ లో గల సీలింగ్ భూములను 18 మంది దళిత కుటుంబాలు వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నారని అన్నారు. వారు పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగి ఉన్నందున భూభారతిలో పట్టా హక్కు కల్పించి ఆదుకోవాలని ఆర్డిఓ సూర్యనారాయణ కు దళిత రైతుల తరఫున విన్నవించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ వారికి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ చాలామంది రైతుల పట్టా భూమి అసైన్డ్ భూమిగా ధరణి లో నమోదై రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తాసిల్దారు వాసుమల్ల సరిత కు రైతుల భూ సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ సి పురం సింగిల్ విండో చైర్మన్ గోసుల రాజేష్, కరీరాల మాజీ సర్పంచ్ పాతకోట్ల నాగేశ్వరావు, గ్రామ కార్యదర్శి అన్వర్, తహసిల్దార్ సిబ్బంది, అధికారులు, రైతులు, సీలింగ్ భూ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి ఉత్తమ్ దంపతులతోనే సాధ్యం



*కోదాడ, జూన్ 17 ,ప్రభాతవార్త:*
కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ తోనే సాధ్యం అని కోదాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు అన్నారు. మంగళవారం స్థానిక శకుంతల థియేటర్ సెంటర్ లో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్దే ఆశయంగా, నియోజక వర్గ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న నాయకురాలు ఉత్తం పద్మావతి అన్నారు. వేల కోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ కు అండగా ఉంటామన్నారు. ప్రజల సంక్షేమం కోసం అన్నింటినీ త్యాగం చేసి నిరంతరం ప్రజల కోసం తపిస్తున్న నాయకులు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు అన్నారు. ఎమ్మెల్యే పద్మావతి భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు. కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పద్మావతికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ కౌన్సిలర్లు పెండం వెంకటేశ్వర్లు, కాజా, మైనుదీన్, రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, ఆవుల రామారావు, కారింగుల అంజన్ గౌడ్, గంధం పాండు, రాయపూడి వెంకటనారాయణ, ముస్తఫా, చందు నాగేశ్వరరావు, నెమ్మాది ప్రకాష్, దేవమణి, రహీం, శత్రుజ్ఞ, ఖాజా గౌడ్, కర్రీ సుబ్బారావు, సుధాకర్, సయ్యద్ బాబా, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉచిత పశు వైద్య శిబిరం

*చిలుకూరు జూన్ 17 ప్రభాతవార్త*
మ్తండల కేంద్రంలోని కొత్త చిలుకూరులో సంఘం డైరీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. పశువులకు తగు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సంఘం డైరీ జోనల్ మేనేజర్ నాగ ప్రభువు మాట్లాడుతూ వరి ఎర్ర జొన్నలు తెల్ల జొన్నలు సబ్సిడీపై రైతులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు ఈ అవకాశాన్ని రైతులు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సంఘం డైరీ కోదాడ ప్లాంట్ ఇంచార్జ్ వరప్రసాద్ సంఘం డైరీ సూపర్వైజర్ పొందూరి రమేష్ వైద్యాధికారులు కె ప్రసాద్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## అక్షరాభ్యాసం

*నడిగూడెం, జూన్ 17, ప్రభాతవార్త:*



మండలంలోని వేణుగోపాలపురం ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారము అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ ఉపేందర్ రావ్ విద్యార్థులకు అక్షరాలను దిద్దబెట్టారు. విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరి సౌకర్యాలను వినియోగించుకొని మంచిగా చదువుకోవాలని ఆయన కోరారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేయడంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. బడిబాట లో విద్యార్థుల నమోదు ఆశాజనకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, చంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం



*అనంతగిరి జూన్ 17 ప్రభాత వార్త:*
అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పాలవరం గ్రామంలోని 1వ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అంగన్వాడీ టీచర్ కందకట్ల సైధమ్మ చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు చిన్నారులకు మానసిక శారీరక వృద్ధి, వ్యాధి నిరోధక టీకాలు కేంద్రాలలో వేసియిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య పరీక్షలు, పౌష్టికాహారం, ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నామని అన్నారు. సామూహిక అక్షరాభ్యాసాలు, పాలు గుడ్డు ఒకపూట సంపూర్ణ ఆహారం తమ అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్రమాల పట్ల తల్లులకు పూర్తి అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రంలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం " లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీతామహాలక్షి ్మ, ఉపాధ్యాయులు దళితులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాల పరిశీలన

*నడిగూడెం, జూన్ 17, ప్రభాతవార్త:*



మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ గృహాలను ఎంపీడీవో హరి సింగ్ పరిశీలించారు. పైలట్ ప్రాజెక్టు కింద గ్రామాన్ని ఎంపిక చేయడంతో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గృహాల నిర్మాణం ఏ స్థాయిలో ఉందో తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేయాలని సూచించారు. నిర్దేశించిన సమయంలో గృహాల నిర్మాణంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

***భువనగిరి ,జూన్ 17 ప్రభాతవార్త***

వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వచ్చే మూడు నెలలు జాగ్రత్తగా ఉంటూ ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో మెడికల్, మండల పంచాయతీ అధికారులు, మిషన్ భగీరథ, రెసిడెన్షియల్ పాఠశాలల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తుగా ప్రణాళికలను రూపొందించుకొని అమలు చేయాలని తెలిపారు. గ్రామాలలో మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు అందుబాటులో ఉంటూ పిచ్చి మొక్కలను, వాటర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికపుడు శుభ్ర పర్చాలన్నారు. ఎస్సీ, ఎస్టీ , బి.సి మైనారిటీ, కె.జి.బి.వి హాస్టల్స్ లో మంచి నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేసి శుభ్రపరచాలన్నారు. ప్రతి శుక్రవారం రోజు ఫ్రై డే డ్రై డే గా పాటించాలన్నారు . ప్రతి గ్రామాలలో దోమల నివారణ




కోసం ఫాగింగ్ స్ప్రే చేయాలన్నారు. ముందస్తుగా ఆయిల్ బాల్స్ ను తయారు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. మురుగు నీటి నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడం ద్వారా దోమల నివారణ అరికట్టవచన్నారు. వాటర్ ట్యాంకుల పై కప్పు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మెడికల్ సిబ్బంది, మండల పంచాయతీ అధికారులు సమన్వయంతో గ్రామంలో ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాలలో మంచినీటి సహాయకులు అందుబాటులో ఉండి మంచి నీటిని క్లోరినేషన్ చేసి, ట్యాంకులలో స్వచ్ఛమైన మంచి నీరును ట్యాంకులలో నింపాలన్నారు. ప్రతి గ్రామంలో ఆర్. ఓ ప్లాంట్ ఉన్నందున మంచినీటి కోసం ఆర్. ఓ ప్లాంట్ వాటర్ ను ఉపయోగించు కోవాలన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్స్ ఆవరణ పరిధిలో ఉన్న చెత్త , చెదారం ఎప్పటికపుడు శుభ్ర పరచలన్నారు. గ్రామాలలో డ్రైనేజ్ పైప్ లీకేజీ లేకుండా చూడాలన్నారు. వైద్య సిబ్బంది రానున్న మూడు నెలలు సీజనల్ వ్యాధులు ప్రభల కుండా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. త్రాగు నీటి పరిశుభ్రత , క్లోరినేషన్, పారిశుధ్య నివారణ వంటి అంశాలలో పంచాయతీ అధికారులు, గ్రామ నీటి అధికారులు చురుకుగా వ్యవహ రించాలన్నారు. నీటి శాంపిల్ లను పరీక్షించి క్లోరిన్ స్థాయి చూడాలన్నారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ హాస్టల్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి. ఈ. ఓ శోభా రాణి , జిల్లా పంచాయతీ అధికారి సునంద , జిల్లా వైద్య శాఖ అధికారి మనోహర్, మిషన్ భగీరథ అధికారి కరుణాకర్, జిల్లా వైద్య అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎం.పి. ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మక్త అనంతారం రైతుల ఆందోళబునాది గాని పనులను అడ్డుకుంటామన్న రైతులు

***బీబీనగర్, జూన్ 17 ప్రభాతవార్త:***

మండలంలోని మక్తనంతారం గ్రామ రైతులు బునాదిగాని కాలువ వద్ద మంగళవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి పూర్తి సమాచారాన్ని ఇవ్వకుండా పనులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో కూడా భూ నిర్వాసితులకు కొంతమందికి డబ్బులు రాలేదని ఆరోపించారు. రైతులకు గ్రావిటీ ద్వారా నీళ్లను వదలాలని డిమాండ్ చేశారు. భూ యాక్టివేషన్ హద్దురాలను నాటిన పిదప పనులు చేసుకోవాలని కోరారు. కనీసం గ్రామసభ పెట్టి రైతులకు తెలియజేయకుండా పనులు చేయడం సరైనది కాదని, పనులు ఆపాలని రైతులు డిమాండ్ చేశారు. గతంలో పొలాలవారీగా కాలువ నుంచి పైపులు ఉండేవని ఇప్పుడు వాటిని తొలగించి అక్కడక్కడ తూములు నిర్మాణం చేస్తున్నారని దీనితో నీటి ప్రవాహం పెరిగినప్పుడు గేటు తెలిస్తే పంట పొలాలు మునిగే ప్రమాదం ఉందని ఆందోళన చేశారు. ప్రతి పంట పొలానికి కాలువ నుంచి పైపులు



పెట్టుకునే అవకాశం కల్పించాలని రైతులు మొరపెట్టుకున్నారు. రైతులమైన మాకు న్యాయం జరిగేదాకా పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పసులాది శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ బాల బోయిన బసవయ్య, ధర్నా బోయిన రాములు, పడమటి అంజిరెడ్డి, దాతర బోయిన వెంకటేష్, ధర్నా బోయిన పెంటయ్య, ధర్నా బోయిన శ్రీనివాస్, పసులాది చంద్రశేఖర్, గౌరెల్లి జగన్, శ్యామల మల్లారెడ్డి, గౌరెల్లి నరసింహ్మా, గౌరెల్లి వెంకటేష్, పసులాది ఆంజనేయులు, భీమనపల్లి రాములు, జవాజి బాలయ్య, ధర్నా బోయిన అచ్చయ్య, బింగి జంగయ్య, గ్యార పెంటయ్య, గ్యార చెన్నయ్య తదితరులు ఉన్నారు.

## జిల్లాలో అభివృద్ధి పనులకు కేంద్రం నుంచి రూ. 8.47 కోట్లు నిధుల మంజూరు

– కేంద్ర మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్ వెల్లడి

**భువనగిరి, జూన్ 17 ప్రభాతవార్త** యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్రామీణ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం మరోమారు సానుకూలంగా స్పందించిందని బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు . , మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం రూ. 8.47 కోట్లు నిధులు మంజూరయ్యని,. ఈ నిధులతో జిల్లాలో 63 అభివృద్ధి పనులు చేపట్టనున్నారని ఆయన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారుజిల్లాలో పలు గ్రామాల రవాణా సమస్యల నివారణకు గాను వంతెనల నిర్మాణానికి రూ. 2 కోట్లు మంజూరు చేశారు. 26 భవనాల



నిర్మాణానికి రూ. 3.12 కోట్లు కేటాయించారని,. వీటితో సమావేశాల హాల్స్, కమ్యూనిటీ సెంటర్లు, పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. !!! నీటి వనరుల అభివృద్ధి:గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి లభ్యతకు ఊతమిచ్చే విధంగా 27 నీటి ప్రాజెక్టులకు రూ. 3.35 కోట్లు నిధులు మంజూరి అయ్యాన్నారు ఈ సందర్భంగా డా. బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ దృష్టిలో గ్రామీణ అభివృద్ధి ఎప్పుడూ ప్రాధాన్యమే.న ని,నా విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని యాదాద్రి భువనగిరి అభివృద్ధికి ఈ నిధులు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వానికి, ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ తదితరులున్నారు

## భూభారతి ఫిర్యాదులపై పరిష్కారానికి కృషి చేస్తాం : ఆర్డిఓ

***బొమ్మలరామారం జూన్ 17 ప్రభాతవార్త :***

బొమ్మలరామారం మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ రెవెన్యూ సదస్సులో భాగంగా వచ్చిన ఫిర్యాదులపై పరిష్కారం చేస్తామని ఆర్డీవో కృష్ణారెడ్డి అన్నారు మంగళవారం మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రెవెన్యూ సదస్సులో వచ్చిన 451 ఫిర్యాదులను పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు భూభారతిలో సమస్యలు ఉంటే వెంబడే ఎమ్మార్వో కార్యాలయం తెలపాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రావు సీనియర్ అసిస్టెంట్ శోభ ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది దొమ్మాట శంకర్ మరియు ఎమ్మార్వో సిబ్బంది పాల్గొన్నారు...



## ట్రాక్టర్ దొంగను పట్టుకున్న పోలీసులు..

***ఆలేరు జూన్ 17 ప్రభాతవార్త***



ఆలేరు మండలం గుండ్లగూడెంలో గ్రామంలో ట్రాక్టర్ దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని మంగళవారం అరెస్ట్ చేశామని ఆలేరు పోలీస్ ఎస్ హెచ్ ఓ ఎం. కొండల్ రావు చెప్పారు. మంగళవారం ఆలేరు పోలీస్ స్టేషన్లో ఆయన వివరాలు తెలుపుతూ ఈనెల 11న గుండ్లగూడెంలో నిలిపిఉన్న ట్రాక్టర్ ను గుర్తు తెలియని వ్యక్తి అపహరించుకు పోయాడని ఈవిషయమై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టామన్నారు. దర్యాప్తు అధికారిగా పి. ఎస్ ఐ ఉపేందర్ రెడ్డి, సీసీ కెమెరాల్లోని దృశ్యాల ఆధారంగా దొంగను పెద్దపల్లి జిల్లా మంథని మండలం పుట్టపాక గ్రామానికి చెందిన ముప్పిడి రమేష్ గా గుర్తించామన్నారు. నిందతుడు రమేష్ మంగళవారం ఉదయం ఎన్ హెచ్ 163 మీదుగా హైదరాబాద్ వైపు వెళ్తున్న క్రమంలో ఆలేరులోని జీడికల్ క్రాస్రోడ్డు వద్ద గుర్తించి అరెస్ట్ చేశామన్నారు. సాక్షుల సమక్షంలో నిందితుని ఇంటివద్ద ఉంచిన ట్రాక్టర్ ను స్వాధీన పర్చుకున్నామన్నారు. యాదాద్రి ఏసిపి శ్రీనివాసనాయుడు పర్యవేక్షలో కొనసాగగా, నిందితుని పట్టివేతలో భాగస్వాములైన అధికారుల ను, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ,పి సీ మహేష్, పి సీ చంద్రశేఖర్, యాదాద్రి జోన్ డిసిపి అభినందించారన్నారు.

## టిప్పర్ బోల్తా డ్రైవర్ కి స్వల్ప గాయాలు

***మునగాల జూన్ 17 ప్రభాతవార్త***

టిప్పర్ బోల్తా కొట్టి డ్రైవర్ కు స్వల్ప గాయాలైన సంఘటన మునగాల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే మునగాల లో పోలీస్ స్టేషన్ ఎదురుగా నారాయణ గూడెం రోడ్డు టిప్పర్ లారీ మళ్లిస్తుండగా ప్రమాదవశాత్తు 65వ నెంబర్ జాతీయ రహదారిపై బోల్తాపడటం జరిగింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కి స్వల్ప గాయాలై



ఏ ఒక్కరు ప్రమాద భారీన పడక పోవడంతో పోలీసులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. పోలీస్ స్టేషన్ ఎదురుగా ఈ ప్రమాదం జరగడంతో కొంత మేరకు ట్రాఫిక్ అంతరాయం వాటిల్లింది. ట్రాఫిక్ ని క్రమబద్ధీకరించేందుకు ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. దీంతో ప్రయాణికులకు ఇబ్బంది కాకుండా ట్రాఫిక్ మళ్లిస్తూ వాహనాన్ని పక్కకు తీసేందుకు సహాయ చర్యలు చేపట్టారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మున్సిపల్ కమిషనర్ రామలింగం

***భువనగిరి రూరల్ జూన్ 17 ప్రభాతవార్త:***



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వంద రోజులలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ కమిషనర్ రామలింగం ఆదేశాలతో పట్టణంలోని వృత్తి వ్యాపారుల లైసెన్సులకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రేడ్ లైసెన్స్ లేని వారికి ట్రేడ్ లైసెన్స్ విధించుట, కాల పరిమితి ముగిసిన ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేశారు. అనంతరం మున్సిపాలిటీలోని పలు వార్డులలో తడి చెత్త, పొడి చెత్త విడిగా అందజేసి పారిశుధ్య కార్మికులకు సహకరించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పలు వార్డులలోని మహిళలకు అవగాహన కల్పించారు. దోమల నివారణకై వార్డులలో స్ప్రే చేశారు. నిల్వ ఉన్న నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ వేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణంలో నాణ్యత పై రాజీ పడేది లేదు

## -ప్రతి రోడ్డు 5.5 మీటర్ల వెడల్పు ఉండాల్సిందే -..రోడ్ల నిర్మాణ పనితీరు పై అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షల కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



*మునుగోడు జూన్ 17 ప్రభాత వార్త*

రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నియోజకవర్గంలోనీ పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రోడ్ల పనుల పురోగతిపై అధికారిక క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులు, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ రోడ్డు నుండి ముష్టిపల్లి వరకు, ముష్టిపల్లి నుండి నాంపల్లి వరకు జరుగుతున్న ఆర్ అండ్ బి రోడ్ల పనులు ఎంతవరకు వచ్చాయని కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.వీటితోపాటు అంగడిపేట నుండి లెంకలపల్లి వరకు చేపట్టబోయే రోడ్డు పనులకు సంబంధించి టెండర్ ప్రొసీజర్ ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారు. నాంపల్లి నుండి ఇడికుడ వరకు, ఇడికుడ నుండి కమ్మగూడెం(తెరట్ పల్లి) వరకు ఉన్న పంచాయతీరాజ్ రోడ్లను ఆర్ అండ్ బి రోడ్లుగా మార్చిన తర్వాత వాటి పనులకు సంబంధించి పురోగతి పై అడిగి తెలుసుకున్నారు. వీటితోపాటు నియోజకవర్గంలో బీతిలీ(బ్ల్యు త్ర్వ్యు ల్హ్నీ) కింద ఎన్ని రోడ్లకు ప్రపోజల్స్ పంపించారనే విషయాలపై చర్చించారు.పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న పిఆర్ రోడ్ల పనుల పురోగతిపై అధికారులు, కాంట్రాక్టర్లతో చర్చించారు.ప్రస్తుతం జరుగుతున్న 57 రోడ్ల పనులు ఎంతవరకు వచ్చాయి ఎప్పటి వరకు పూర్తవుతాయని ప్రశ్నించారు.ఇవే కాకుండా మరో 34 పి ఆర్ రోడ్ల టెండరింగ్ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు... ప్రస్తుతం జరుగుతున్న 89 రోడ్డు పనుల ప్రోగ్రెస్ పై ఫోకస్ పెట్టి ప్రతిరోడ్డు 5.5 మీటర్లు వెడల్పు తో నాణ్యతతో నిర్మించాలన్నారు. నియోజకవర్గం లోని ప్రతి పిఆర్ రోడ్డు 3.75 మీటర్ల నుండి 5.5 మీటర్ల వెడల్పుకి మార్చాలని అ ది. కా ం ల న ఆదేశించారు.నియోజకవర్గంలో ఏ రోడ్డును చూసినా కూడా 5.5 మీటర్ల వెడల్పుతో ఉండాలని సూచించారు.. విడతల వారీగా నియోజకవర్గంలోని అన్ని రోడ్లను నిర్మాణం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణం కోసం, ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తెప్పించే బాధ్యత నాదని, నాణ్యత రోడ్ల నిర్మాణం చేయాల్సిన బాధ్యత మీపై ఉందని కాంట్రాక్టర్లకు సూచించారు..ఈ సమీక్ష సమావేశంలో రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లతోపాటు, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్, ఆర్ అండ్ బి మునుగోడు డిఈ శరత్ చంద్ర, పిఆర్ ఎఈ సతీష్ పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ

*సూర్యాపేట జూన్ 17 ప్రభాతవార్త:*

వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ప్రాంతమైన సూర్యాపేట జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.వానాకాలం 2025 సీజన్ కు సంబంధించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో 2,85,344మంది రైతులకు గాను మూడు ఎకరాల లోపు వరకు ఉన్న 2,17,698 మంది రైతులకు రూ. 167.69 కోట్ల నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ అయినవని కలెక్టర్ తేలిపారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు.వ్యవసాయ భూమి పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. కాగా, ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

## కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలతో ప్రజలను మోసం చేస్తుంది

### కడియం రామచంద్రయ్య.

*తిరుమలగిరి జూన్ 17 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైంది. రాష్ట్రంలోఆ పార్టీ హామీలు అమలు చేయడంలో విఫలమైందని, ప్రజలను మోసం చేస్తుందని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య అన్నారు.మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నరేంద్రమోడి ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. 81 కోట్ల మంది పేద ప్రజలకు ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తుందని , ఆయుష్మాన్ భారత్ కింద ప్రజలందరికీ వైద్యం అందుతుందని, 33 శాతం మహిళా రిజర్వేషన్ల బిల్లు ప్రవేశ పెట్టిన ఘనత భారతీయ జనతా పార్టీదన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద 3.07 లక్షల కోట్ల మంది రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. 11 సంవత్సరాల లో అన్ని దేశాలలో భారతదేశాన్ని అగ్రహాలు నిలిపిన ఏకైక ప్రధానమంత్రి మోడీ అని ,2014లో ప్రపంచంలో 10వ స్థానంలో ఉన్న భారత దేశం 2024లో 4వ అతి పెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల్లో 54 లక్షల 917 కి.మీ. జాతీయ రహదారులు ఏర్పడ్డాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలు విఫలమయ్యాయని ఆయన చెప్పారు స్థానిక సంస్థలు వస్తాయన్న తరుణంలో రైతులకు రైతుబంధు మొదలు పెట్టారని గతంలో మధ్యలో నిలిచిపోయిన



రైతుబంధు సంగతి ఏంటని ఆయన ప్రశ్నించారు ఈ రైతుబంధు కూడా పూర్తిస్థాయిలో అమలు అవుతాయి కాదని ఆయన అన్నారు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ ఉండాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులువై.దీనదయాళ్, ఎం.యాదగిరి, మూల వెంకట్రెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, మూల వెంకన్న, కృష్ణానాయక్, కడియం మధు. రూపని వెంకన్న పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

### అమ్మ మాట అంగన్వాడి బాటలో విద్యార్థులకు అక్షరాభ్యాసం



*మునుగోడు జూన్ 17 ప్రభాత వార్త*

మండల పరిధిలోనీ చీకటిమామడి గ్రామపంచాయతీ లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు విజయ, శోభ ఆధ్వర్యంలో ప్రీస్కూల్ తల్లులతో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి లావణ్య కుమారి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి స్కూళ్లకు వచ్చే పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్య వర్క్బు బుక్స్ రాయించడం జరుగుతుందని తెలియజేస్తూ తల్లులకు అవగాహన కల్పించారు. ప్రతి బుధవారం పిల్లలకు ఎగ్ బిర్యానీ పెట్టడం జరుగుతుందన్నారు. తదనంతరం ఆట పాటలు ఆడుతూ నూతన విద్యార్థులకు పువ్వులు, బెలూన్సులతో ఘనంగా స్వాగతం పలికి విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ వెంకటమ్మ, సూపర్వైజర్ శివేష, రాజీవ్ నగర్ టీచర్ రజిని,ఏఎన్ఎంలు , ఆయా ఇందిరమ్మ, గర్భిణీలు, బలంతలు, తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు

### మన ఊరు మనబడి కి దాతల సహకారం ఒక వరం.

*.. సూర్యాపేట జూన్ 17 (పెనపహాడ్) ప్రభాతవార్త:*



గ్రామ దాతల సహకారం పాఠశాలకు అందించడం ఒక వరం. అని ప్రధానోపాధ్యాయులు పిండగ నరసయ్య, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు వెంకన్న అన్నారు. మండల పరిధిలోని యుపిఎస్ దోసపహాడ్ పాఠశాల పూర్వ విద్యార్థి, గ్రామ ఉప సర్పంచ్, వ్యాపారవేత్త, కొండేటి మంజుల జానకి రెడ్డి సన్మాన కార్యక్రమాన్ని ఉద్దేశించి మంగళవారం వారు మాట్లాడారు. పాఠశాల విద్యార్థులకు పదివేల విలువగల క్రీడా సామాగ్రిని అందించిన విషయం తెలిసినదే. ఈరోజు మంజుల జానకి రెడ్డి హైదరాబాదు నుండి తమ గ్రామానికి వచ్చిన సందర్భంగా వారిని పాఠశాల బృందం శాలువా, పూల మాలతో ఘనంగా సత్కరించారు. జానకి రెడ్డి మాట్లాడుతూ తరగతి గదులలో కిటికీల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గద్దల వెంకటరమణ నాగయ్య ఉపాధ్యాయులు కళ్యాణి, విజయ కుమారి, విప్లవ కుమార్, వై ఎంకన్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భువన్ సర్వే కు సహకరించండి

### ి మున్సిపల్ కమిషనర్ ..బి.శ్రీనివాస్

*సూర్యాపేట జూన్ 17 ప్రభాతవార్త*

: 100 రోజుల ప్రణాళికలో భాగంగా 15వ రోజు సూర్యాపేట పట్టణంలోని 15వ వార్డు బాలాజీ నగర్ నందు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని గృహాలను మున్సిపల్ బిల్ కలెక్టర్లు మరియు రెవిన్యూ సిబ్బంది మీ ఇండ్లకు వొచ్చి ప్రస్తుతం ఇంటి కొలతలు తీసుకొని అట్టి కొలతల ప్రకారం పన్నుల హెచ్చు తగ్గులను సవరించడం జరుగున్నని ఇట్టి సర్వే కు వొచ్చే సిబ్బందికి గృహా ,వ్యాపార,వాణిజ్య సంస్థల వారు సహకరించాలి అని కోరినారు,మరియు గృహా యజమానులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని లేని యెడల రానున్నవర్షా కాలం దృష్ట్యా వర్షపు,మురికి నీరు నిల్వ చేరి దోమలు పెరగడంతో పాటు సీజనల్ వ్యాధులుడెంగ్యూ ,మలేరియా, టైఫాయిడ్ ఇతరత్ర వ్యాధులు ప్రబలి అనారోగ్య పరిస్థితులు వొచ్చునని అట్టి వ్యాధులు రా కుండా ముందస్తూ చర్యలు తీసుకొని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు,పట్టణ ప్రజలు తమ ఇండ్లలోని కూలర్లు,టైర్లు ,చెట్ల తొట్టిలలో మరియు నీరు నిల్వ వుండు ప్రాంతాలలో మురికినీరు నిల్వ లేకుండా మరియు అట్టి వాటిలో దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని అన్నారు,రానున్న వర్షా కాలము దృష్ట్యా శిధిలావస్థలో ఉండి కూలిపోవడానికి సిద్ధంగా వున్న ఇండ్లలో ప్రజలు నివసించ కుండా సురక్షి త ప్రాంతా లకు వెళ్ళి నివ సించాలి అని అన్నారు,.. గృహ,వాణిజ్య ,వ్యాపార సంస్థల వారు తమ ఇండ్ల లోని చెత్తను తడి ,పొడి,హానికర మయిన చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలి అన్నారు,వీధులలో సంచరించు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని పెంపుడు కుక్కల మెడకు బెల్ట్ లు, టీకాలు వేయించాలి అన్నారు, వార్డు లో మున్సిపాల్టీ సరఫరా చేయు నీటి లో క్లోరిన్ టెస్టింగ్ చేయించుట జరిగింది.మరియు మురికి కాలువలలో నీరు నిలువ గల ప్రాంతాలలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వెయిట జరిగింది నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్వయం సహాయక గ్రూప్ గా ఏర్పాటు చేయు టకు మహిళలకు అవగాహన కల్పించారు. చిరు వ్యాపారాలు చేసుకొనే వారికీ గుర్తించి స్ట్రీట్ వెండర్ సంఘలు చేయుటకు ప్రతి పాదనలు తీసుకున్నారు. వ్యాపార సంస్థలను గుర్తించి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయడం తో పాటు రానున్న వర్షా కాలం ను దృష్టిలో పెట్టుకొని శిధిలావస్తలో కూలి పోవడానికి సిద్ధంగా వున్న భవనాల వారికీ నోటీసు లు జారీచేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ డీ.ఇ సత్యారావు, సానిటరీ ఇన్స్పె క్టర్ సారగండ్ల శ్రీనివాస్ , రెవిన్యూ సిబ్బంది గౌసుద్దీన్ ,మనోజ్ కుమార్ టీఎంసీ శ్వేత,వార్డ్ అధికారి మహ్మద్ రహీమ్ ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ మహిళ సంఘము సభ్యులు వార్డు

# బాధితులకు పట్టా పాసుబుక్కులు అందజేయాలి

నల్గొండ ఆర్డీవో వినతి పత్రాన్ని అందజేసిన రైతులు,నాయకులు



**నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 17** ఎల్లారెడ్డిగూడెం శివారులోని సర్వే నెంబర్ 399,411,414, 415,425, 426,4 44,ప్రభుత్వ భూమి ఈ భూమి గత 4050 సంవత్సరాల క్రితం భూమిలేని దళిత,బడుగు, బలహీన వర్గాలకు తల ఎకరం చొప్పున 69 మందికి అప్పటి ప్రభుత్వం అసైన్మెంట్లో పెట్టి వీరికి భూమి చూపించడం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు రైతులు ఆ భూమిని సేద్యం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. 2008లో రాజీవ్ స్వగృహ పేరుతో రైతులను మభ్యపెట్టి పాస్ పుస్తకాలు తీసుకోవడం జరిగింది. అందులో కొంత మంది రైతులు మాకు న్యాయం చేయాలని కోర్టును ఆశ్రయించడం జరిగింది. ఇందులో కొంతమంది రైతులు చనిపోవడం జరిగింది. అయినప్పటికీ వారి కుటుంబాలు ఆ భూమిని సేద్యం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కొంతమంది రాజకీయ నాయకులు వారి లబ్ధి కోసం రైతుల్ని నమ్మించి మీకు పాస్ పుస్తకాలు ఇప్పిస్తాము మీరు కోర్టులో రాజిపడాలని ఒత్తిడి చేస్తున్నారు. ఈ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం మార్చుకోవాలని చూస్తున్నారు.రైతులు మాత్రం అస్సలు ఒప్పుకునే ప్రసక్తి లేదని మాకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని మాకు పాసు పుస్తకం ఇచ్చి రైతు బంధు, రైతు బీమా వర్తించేలా చూడాలని ఈరోజు నల్లగొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆ నిరుపేద కుటుంబాలకు పక్కా పాస్ పుస్తకాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపిటిసి కుమ్మరి శంకర్,గాదె నరసింహ, దండు రవి, దండు నాగరాజు,శ్రీను, దండు శంకర్, దండు శంకరయ్య, అంతటి సత్యనారాయణ, మడగొని సైదులు,విద్యార్థి సంఘం నాయకుడు వాడపల్లి నవీన్,బాధితులు గంధం లింగయ్య,ఏర్పుల ఎల్లమ్మ, పిట్టల శంకర్,గంగాదేవి సత్తయ్య, బండారు శంకర్,బొంగు లింగయ్య, చిక్కుల వెంకన్న,దండు లింగయ్య, దాసరపు రమేష్, దండు లింగయ్య, పట్ల ఎల్లయ్య, రైతులు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు




## ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి : సిపిఎం డిమాండ్

చిట్యాల, జూన్ 17,ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దుల్లో నక్సలైట్ లను ఏరివేస్తామనే కారణంగా జరిపే మారణహోమంను వెంటనే ఉపసంహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, గుడిసె లక్ష్మినారాయణ, జిట్ట స్వామి, కోనేటి రాములు, మాదరబోయన వెంకన్న, రూపని ఇద్దయ్య, చంద్రమోళి, చిరబోయిన లింగయ్య, మేడి నర్సింహా తదితరులు ఉన్నారు.

## జాతీయ రహదారిపై చెత్తా చెదారం పట్టించుకోని అధికారులు

నేషనల్ హైవే జీఎంఆర్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది



**ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 17** నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం నేషనల్ హైవే 65వ జాతీయ రహదారి పక్కన గత రెండు నెలలుగా చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసనతో కంపు కొడుతుంది, గ్రామపంచాయతీ సిబ్బంది, నేషనల్ హైవే జీఎంఆర్ సిబ్బంది చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు, దీనిపై మున్సిపాలిటీ సిబ్బందికి సమాచారం ఇచ్చినా కూడా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు చెప్తున్నారు, వర్షాకాలం రావడంతో ఈగలు దోమలతో దుర్వాసన వెదజల్లుతుంది,రోడ్డు వెంబడి నడవాలంటే ప్రజలు భయపడుతున్నారు తక్షణమే అధికారులు స్పందించి చెత్తకుప్పను శుభ్రం చేయాలని కోరుకుంటున్నారు. గ్రామపంచాయతీ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు వీరిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజిత



**నకిరేకల్, జూన్ 17, ప్రభాతవార్త** అంగన్వాడీ కేంద్రాలను చిన్న పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ మున్సిపల్ చైర్ పర్సన్ చెవుగోని రజిత శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం అమ్మమాట అంగన్వాడి బాట , అక్షరాభ్యాసం అనే కార్యక్రమాన్ని నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని పన్నాలగూడెం1 వ కేంద్రం 9 వ వార్డు గల అంగన్వాడీ కేంద్రంలో తేదీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందజేయబడుతుందని, దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిడిపిఓ అస్రా అంజుమ్ మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు చేపడుతున్నటువంటి అంగన్వాడీ పిల్లలకు విద్యాభ్యాసం, పౌష్టికాహారం అందజేయటం గురించి మరియు పిల్లలకు కావలసినటువంటి ఆటవస్తుల, వాటి వినియోగం గురించి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఆఫీసర్ అస్రా అంజుమ్, సూపర్వైజర్ జి.సునీత, అశ్రీత, ఎన్జీవో ఝాన్సీ, స్థానిక అంగన్వాడీ టీచర్ కనుకుంట్ల సుజాత, కొండా సుజాత, ధనమ్మ, అంగన్వాడి పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట

నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 17



మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాలతో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంను ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్లారెడ్డి గూడెం 1వ అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో భాగంగా ప్రిస్కూల్ లో కొత్తగా నమోదు అయినా పిల్లలకు సామూహిక అక్షరాబ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగినది.కార్యక్రమంలో భాగంగా ప్రీ స్కూల్ పిల్లల నమోదు 36 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ లో జరిగే ప్రీస్కూల్ విద్యా కార్యక్రమాలు పేరెంట్స్ కి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది పిల్లలకు నాణ్యమైన భోజనంతో పాటు పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలు ఉండును తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి గూడెంల్లి వైస్ సర్పంచ్ భూపాల్ రెడ్డి , వార్డ్ మెంబర్ లింగస్వామి. సూపెర్వైసర్ సరిత,అంగన్వాడీ టీచర్స్ నిర్మల,సంధ్య మరియు కామినేని హాస్పిటల్ విద్యార్థులు, ప్రిస్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ధైద రవీందర్ పుట్టినరోజు వేడుకలు

నార్కెట్ పల్లి, ప్రభాతవార్త జూన్ 17

కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గ టీపీసీసీ కార్యదర్శి ధైద రవీందర్ పుట్టినరోజున నిరుపేదల ఆకలి నిలయం మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 292 రోజున బిక్షాటన,నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 100 మందికి అన్నదానం చేయడం జరిగింది.ప్రజల మధ్య నిత్యం ఉండి సమాజ సేవ చేసేటటువంటి వ్యక్తి ధైద రవీందర్. తను మాట్లాడుతూ ఈ సంస్థ ను ఎన్నో రోజులగా చూస్తున్న ప్రతిరోజు 100మందికి ఉచిత భోజనంని అందించటం చాలా గోప్ప విషయం, భగవంతుని రూపం ఎంతో నీష్ట నిబద్దత కలిగినవ్యక్తి ధైద నాగరాజు. ఈ సంస్థ కు నేను నా వంతు సహాయ సహకారాలు అందిస్తాను అని తెలిపారు. కార్యక్రమంలో శ్రీపతి గణేష్, గుంటూరి ఈశ్వర్ రావ్, అభి, సిద్దూ తదితరులు పాల్గొన్నారు



## వృద్ధాశ్రమంలో ధైద రవీందర్ పుట్టినరోజు వేడుకలు

ప్రభాతవార్త నకిరేకల్ జూన్17



ఈ రోజు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ధైద రవీందర్ జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వృద్ధులకు, చీరలు, దుస్తులు పండ్లు,పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గార్లపాటి రవీందర్ రెడ్డి, నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్షత్ చనగాని రాజశేఖర్ గౌడ్ సురేష్ ధైద సురేష్, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడే వేణుగోపాలస్వామి మాస కళ్యాణం

**నార్కట్పల్లి ప్రభాకర్ జూన్ 17** నేడు బుధవారం నార్కట్పల్లి గ్రామంలో కల వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో మాస కల్యాణం నిర్వహించినట్లు ఆలయం చైర్మన్ దోసపాటి ప్రసాద్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి తీర్థప్రసాదాలు సేకరించాలని. కళ్యాణంలో పాల్గొనదలచిన వారు 8978991500,9949034526 సంప్రదించగలరని, కోరారు, అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని అన్నారు

## నియోజకవర్గంలో ఎస్ఐల బదిలీలు

ప్రభాత వార్త కేతేపల్లి జూన్17

నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల, కేతేపల్లి ఎస్సైలు బదిలీ అయ్యారు, చిట్యాల లో ఇప్పటివరకు పని చేసిన ధర్మ. కేతేపల్లి మండలంలో పనిచేసిన శివతేజ,విఆర్ నల్లగొండకు బదిలీపై వెళ్లారు, చిట్యాల ఎస్ఐగా ఎం రవికుమార్ బాధ్యతలు స్వీకరించరున్నారు, కేతేపల్లి ఎస్సైగా సతీష్ నల్గొండ విఆర్ నుంచి బదిలీపై వచ్చారు.

# కార్పెంటర్ షాపులపై అటవీశాఖ అధికారుల దాడులు ఆపాలి

### డిఎఫ్ఓ కు సిఐటియు వినతి

**నల్గొండ టౌన్ జూన్ 17, ప్రభాత వార్త:** కార్పెంటర్ షాపులపై అటవీ శాఖ అధికారుల దాడులు ఆపాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్గొండ పట్టణ అధ్యక్షుడు సలివోజు సైదాచారి కోరారు మంగళవారం తెలంగాణ కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రాణి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పెంటర్ షాపు దగ్గరకు అటవి శాఖ అధికారులు దాడులు చేసి షాపులో వేప తుమ్మ కలప నిలువ ఉండవద్దని ఉంటే సీజ్ చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. కార్పెంటర్ షాపు యజమాని ఒకటి రెండు భవనాలకు సరిపడా కలప షాపులలో నిల్వ ఉంచుకోవడం సహజంగానే జరుగుతుందని అన్నారు ఇంటి యజమానులు దర్వాజా తలుపులు కిటికీలు చేయించుకోవడానికి కొంత కలప షాపులో పెడుతుంటారని అన్నారు కార్పెంటర్ షాపులపై అటవి



శాఖాధికారులు దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేయవద్దని జిల్లా అటవీశాఖ అధికారికి విజ్ఞప్తి చేశారు అక్రమ కలప రవాణా జరిగితే తనిఖీలు చేయడం కు ఎలాంటి అభ్యంతరం లేదని షాపులపై దాడులు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. అటవీశాఖ అధికారులు కార్పెంటర్ షాపులపై దాడులు ఆపకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అద్దంకి నరసింహ, అవుట రవీందర్ , తెలంగాణ కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పట్టణ సహాయ కార్యదర్శి గడగోజు సైదాచారి కమిటీ సభ్యులు బత్తినోజు సైదాచారి, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కు సరుకులు, గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలి

*జూన్ 17ప్రభాత వార్త తిప్పర్తి*



జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి. సిఐటియుప్రభుత్వ ఆ పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మధ్యాహ్న భోజన పథకానికి ప్రభుత్వమే వంట సామాన్లు సరుకులను సప్లై చేయాలని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుతిప్పర్తి మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల ఎంఈఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎంఈఓ నరసింహ నాయక్ గారికి జులై 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొనడం జరుగుతుందని సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా గణేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకానికి ప్రభుత్వమే సరుకులను గ్యాస్ సప్లై చేయాలని గుడ్లను సప్లై చేయాలని మరియు మధ్యాహ్న భోజన కార్మికులకు చూడు పిక్స్ండ్ వేతనం నిర్ణయించి కనీస వేతనం 26,000 అమలు చేయాలని ప్రమాద బీమా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్మికులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తుంటే ప్రభుత్వం రెండు మూడు నెలల బిల్లులను పెండింగ్లో ఉంచి కార్మికులకు అధిక భారం అయ్యే విధంగా చేస్తుందని బిల్లులు సమయానికి రాకపోవడంతో కార్మికులు అప్పుల పాలవుతున్నారని అన్నారు వెంటనే పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటామని యూనియన్ సమావేశంలో తీర్మానం చేయడమైనది ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పోకల శశిధర్ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ తిప్పర్తి మండల అధ్యక్ష కార్యదర్శులు పోలగోని యాదమ్మ కిన్నెర సైదమ్మ రూతమ్మ సత్తెమ్మ లక్ష్మి మ్మ ప్రేమలత లింగమ్మ వెంకటమ్మ నాగమ్మ కళమ్మ రేణుక ప్రియాంక ఇందిరా పాల్గొన్నారు

# నల్గొండ పట్టణంలోని ఏకశిలా పాఠశాలను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

### పర్యవేక్షణలో జిల్లా విద్యాశాఖ అధికారులు విఫలం

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

**నల్గొండ టౌన్ జూన్ 17, ప్రభాతవార్త:** నల్గొండ భారత విద్యార్థి ఫెడరేషన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని తిరుమల నగర్ రోడ్ నెంబర్.1 లో ఉన్న ఏకశిలా పాఠశాల ఆవరణంలో అమ్ముతున్న పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, టై, బెల్ట్ స్టేషనరీతో ఆఖరికి విద్యార్థుల కాళ్లకు వేసుకునే షూ సాక్స్ కూడా అమ్ముతున్నారని తక్షణమే ఏకశిలా స్కూల్ ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ.. నల్లగొండ పట్టణ కేంద్రంలో కార్పొరేట్ ముసుగులో ఏసీ క్యాంపస్ ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తు కేవలం యూకేజీకి 82 వేల రూపాయలు ఫీజు మరియు పుస్తకాలకు 9000 రూపాయలు వసూలు చేస్తుంటే విద్యాశాఖ అధికారులు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తూ కార్పొరేట్ పాఠశాల కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. పాఠశాల ఆవరణలో పాఠ్య పుస్తకాలు అమ్మవద్దని ప్రభుత్వం నిబంధనలు ఉన్న నిబంధనలను తుంగలో తొక్కి విద్యను అంగడిలో సరుకుగా మార్చుతూ పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువుకు దూరం చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ ఉక్కుపాదం మోపాలని అన్నారు. పట్టణంలోని ఏకశిలా పాఠశాలకు




సీబీఎస్ఈ అనుమతి లేకుండా సీబీఎస్ఈ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ లక్షల రూపాయల ఫీజులు దండుకుంటున్న ఏకశిలా పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలని లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. పట్టణ కేంద్రంలోని కొన్ని ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యార్థుల మోసం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వాటి పుస్తకాలు అమ్మకాలు నియంత్రించడంలో జిల్లా విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో అధిక ఫీజులు తగ్గించాలని పాఠశాల ఆవరణలో పాఠ్యపుస్తకాలు అమ్మితే క్రిమినల్ కేసు నమోదు చేయడానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్గొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మారుపాక కిరణ్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మహేష్ తదితరులు ఉన్నారు.

# తిప్పర్తిలో సంకోజ్ సుశీలమ్మ పార్థివ దేహానికి నివాళి

*జూన్ 17 ప్రభాత వార్త తిప్పర్తి*

తిప్పర్తి ఉమ్మడి గ్రామపంచాయతీ తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు సంకోజు కైలాస్ పతి తల్లి సుశీలమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పాశం రామ్ రెడ్డి. నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్. డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట రవీందర్ రెడ్డి లు సంకోజ్ సుశీలమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎంపీటీసీలు ముత్తినేని శ్యాంసుందర్ కిన్నెర అంజి లోడంగి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ జాకటి మోష నలపరాజు శ్రీనివాస్ చింతకుంట్ల సుదర్శన్ రెడ్డి గుండు శీను ఎర్ర మాద శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# అకస్మాత్తు తనిఖీలు చేపట్టిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

*చందంపేట ప్రభాతవార్త 17*





మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ చందంపేట మండలం చిత్రియాల గ్రామంలో ప్రాథమిక పాఠశాల అకస్మాత్కతానికి తనకి చేశారు విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి విద్యార్థుల సమస్యలను పరిశీలించారు దీనికి ఎంఈఓ చంద్రు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి యూనిఫాం పుస్తకాలు పంపిణీ చేయాలని చెప్పారు ఈ సందర్భంగా విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చాక్లెట్లు పంపిణీ చేశారు బాగా చదువుకొని ఉన్నంత విద్యాభ్యాసాన్ని పూర్తి చేయాలని తెలియజేశారు దీనికి ముందు చిత్రియాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన ఇతర వివరాలను అడిగితే తెలుసుకున్నారు చందంపేట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు డాక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు చందంపేట మండలంలోని మాత శిశు మరణాల వివరాలను కూడా వివరాల గురించి తెలుసుకున్నారు మహిళల్లో రక్తహీనత వైద్యచికితలు చేపట్టాలని ఇతర వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ మండల ప్రత్యేక అధికారి జిల్లా మేస్ సహాయ సంచలనకు జాకబ్ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి డి టి డి ఓ శత్రు నాయక్ ఎంఈఓ చందర్ తాసిల్దార్ శ్రీధర్ బాబు ఎంపీడీవో లక్ష్మి తదివర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఎస్ ఆర్ విద్యార్థినికి నీట్ లో 100 ర్యాంక్

### డిఐఈఓ దస్రు నాయక్ అభినందన



**నల్గొండ రూరల్ జూన్ 17, ప్రభాతవార్త:** నల్గొండ పట్టణం చర్లపల్లి లోని ఎస్ఆర్ కళాశాల విద్యార్థిని బచ్చు ప్రియాంక ఆల్ ఇండియా స్థాయిలో 100 వ ర్యాంకు సాధించిన విషయం విధితమే. మంగళవారం డిఐఈఓ దస్రూ నాయక్ ఎస్ఆర్ కళాశాలకు విచ్చేసి జోనల్ ఇన్చార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి విద్యార్థిని ప్రియాంకను సన్మానించారు. అదేవిధంగా ఆమె తల్లిదండ్రులను అభినందించారు. ప్రియాంకతో పాటు నల్గొండ బ్రాంచ్ లో మెడిసిన్ ర్యాంకు సాధించిన పావని, లేఖన, ప్రవళిక, జ్యోతి, గాయత్రి, దివ్య లను వారి తల్లిదండ్రులను శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ ఎలగందుల వరదారెడ్డి, డాక్టర్ సంతోష్ రెడ్డి, సీఈవో సురేందర్ రెడ్డి, నల్గొండ బ్రాంచ్ అసిస్టెంట్ జోనల్ సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్ లు మనోహర్ రెడ్డి, డీన్ కిషోర్ బాబు, ఏవో సరితా రెడ్డి, అధ్యాపకులు వర్ధన్, ప్రసన్న, శ్రీనివాస్, శోభ విద్యార్థులను అభినందించిన వారిలో ఉన్నారు.

# కోదాడ లో బార్ల ను తలపిస్తున్న వైన్సులు...

-ప్రతి వైన్స్ షాప్ కు సిట్టింగ్ రూమ్. -బహిరంగంగా సిట్టింగ్ రూమ్ లు ఏర్పాటు చేసిన వైన్ షాపుల యజమానులు

-చోద్యం చూస్తున్న ఎక్సైజ్ పోలీసులు -మామూలు ఇచ్చుకో ....సిట్టింగ్ రూమ్ ఏర్పాటు చేసుకో

### -కోదాడలో వైన్స్ షాపుల తీరు.

*కోదాడ, జూన్ 17, ప్రభాతవార్త:*

కోదాడ పట్టణంలో వైన్ షాపు యజమానుల పర్మిట్ రూముల దందా మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతుంది. మామూలు ఇస్తున్నాం మేము ఏం చేసినా అడిగేవాడే లేడు అని బహిరంగంగానే చెబుతున్న మాటలు. కోదాడ లో 11 వైన్ షాపులు ఉన్నాయి. వీటిలో ప్రతి వైన్ షాప్ కి సిట్టింగ్ రూమ్ ఏర్పాటు చేసుకున్నారు నిబంధనల ప్రకారం వైన్ షాపులకు సిట్టింగ్ రూమ్ ఏర్పాటు చేసుకునే అవకాశం లేదు. ఒకవేళ పర్మిట్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలంటే ఎక్సైజ్ పోలీసుల నుండి కొంత మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లించి అనుమతులు పొందాల్సి ఉంటుంది కాగా కోదాడ పట్టణంలో పర్మిట్ రూములకు ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే ఎక్సైజ్ పోలీసులకు మామూలు ఇచ్చి సిట్టింగ్ దందాను కొనసాగిస్తున్నారు. పర్మిట్ రూములలో మందుబాబులకు ఎలాంటి తినుబండారం గాని గ్లాసులను విక్రయించడానికి వీలు లేదు కానీ పట్టణంలోని వైన్స్ షాపుల ప్రక్కన నిర్వహించబడే పర్మిట్ రూములలో ఏకంగా వంటగదులను ఏర్పాటు చేసి మందుబాబులకు కావలసిన తినుబండారాలను అందిస్తున్నప్పటికీని సంబంధిత అధికారులకు కనపడకపోవడం విచారకరం. కోదాడలో వైన్స్ ల



పరిస్థితి చూస్తుంటే నగరాల్లో ఉండే బార్ల ను తలపిస్తున్నాయి. నిత్యం వందలాదిమంది వైన్ షాపుల వద్ద సిట్టింగ్ రూమ్లో తాగుతూ కనిపిస్తున్నారు. ఇంత జరుగుతున్న కోదాడ ఎక్సైజ్ పోలీస్ శాఖ నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది. సిట్టింగ్ రూములను మూయించే పాపాన పోవడం లేదు. యజమానులు నెలనెలా మామూళ్లు అందించడం వల్లే పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం వైన్స్ షాపు వద్ద ఎటువంటి రూములు ఏర్పాటు కానీ, కనీసం కొనుక్కున్న వ్యక్తి తాగటానికి కూడా అవకాశం ఉండదు. కాగా కోదాడలో మాత్రం అందుకు భిన్నంగా ప్రతి వైన్స్ కు ఒక రూమ్ , ప్రక్కన ఉన్న బహిరంగ ప్రదేశం లలో ఏర్పాటు చేసుకొని జోరుగా కాసులతో జె బులు నింపుకుంటున్నారు. కోదాడ పట్టణం జాతీయ



రహదారిపై ఉండడంతో వైన్స్ షాపుల దందా జోరుగా కొనసాగుతుంది. హిస్టారికెన బహిరంగ ప్రదేశాలలో సిట్టింగ్ సదుపాయం వైన్స్ దుకాణాల యజమానులు కల్పించడంతో గంజాయి, డ్రగ్స్ తీసుకునే వ్యక్తులు సైతం ఆయా పర్మిట్ రూములలో కూర్చొని సేవిస్తున్నట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్ సంబంధిత శాఖ అధికారులు వైన్ షాపుల్లో సిట్టింగ్ రూమ్లో దందాపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇటీవల కాలంలో ధరలు పెరిగాయి అన్న నెపంతో వైన్స్ దుకాణాల యజమానులు ఎంఆర్పి కంటే అదనపుడేటను మందు బాబుల నుండి వసూలు చేస్తున్నారని సమాచారం. ఈ విషయంపై కూడా సంబంధిత అధికారులు దృష్టిపెట్టాలని మద్యం వినియోగదారులు కోరుతున్నారు. ఎక్సైజ్ సిఐను సమాచారానికై సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

## మన ఆరోగ్యం... మన చేతు(త) ల్లోనే: మండల వైద్యాధికారి నరేష్

*గరిడేపల్లి, జూన్ 17, ప్రభాతవార్త*

:మన ఆరోగ్యం మన చేతులలోనే మన చేతలలోనే ఉంటుందని దీనిని దృష్టిలో పెట్టుకుని మన జీవనశైలిని సాగించాలని మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్ అన్నారు. గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఉధృత అతిసార నియంత్రణ పక్షోత్సవాల కార్యక్రమం పై గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన టాస్క్ ఫోర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు వారి ఆరోగ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కనీస జాగ్రత్తలు పాటిస్తే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండొచ్చు అన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ నీళ్ల విరోచనాలు కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన వివరించారు. ప్రధానంగా పిల్లల విషయంలో ప్రత్యేకమైన వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఆయన కోరారు. పిల్లలు ఎప్పటికప్పుడు తరచుగా చేతులను సబ్బుతో కడుకోవాలని, బహిరంగ మల విసర్జన చేయకూడదన్నారు. ఇళ్లలో ఉండే పెంపుడు జంతువుల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని



సూచించారు. పెంపుడు జంతువులను పిల్లలు తాకినప్పుడు వెంటనే చేతులు శుభ్రం చేయాలన్నారు. పుట్టిన శిశువులకు ఆరు నెలల పాటు కచ్చితంగా తల్లిపాలు అందించాలని సూచించారు. పిల్లలకు పాలిచ్చే తల్లులు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. వీరికి అవసరమైన ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఇంకు టాబ్లెట్లు ఏఎన్ఎం, ఆశ కార్యకర్తల వద్ద అంగన్వాడి కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. 45 రోజులపాటు ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తల ద్వారా అతిసార వ్యాధి గురించి సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా పిల్లలకు వ్యాధి లక్షణాలు కనిపించినట్లయితే వారికి తక్షణమే ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు జింక్ టాబ్లెట్లు సిబ్బంది అందచేస్తారని తెలిపారు. అంతేకాకుండా సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా మెదడువాపు తదితర వ్యాధులపై ఆయన తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైందని దోమలు పుట్టకుండా కొట్టకుండా చూసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురికి నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు, పాత సీసాలు, పనికిరాని పాత గాబులు, పాడైపోయిన పాత కూలర్లు, వీటిని ఇంటి పరిసరాలలో లేకుండా చూసుకోవాలని కోరారు. ప్రస్తుత సీజన్లో టైఫాయిడ్ వ్యాధి సోకే అవకాశాలు ఉంటాయని ఈ వ్యాధి రాకుండా తాగునీటిని కాచి చల్లార్చి అనంతరం తాగాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ బండ కవిత, ఎంపీడీవో సరోజ, మండల విద్యాధికారి చత్రు నాయక్, పిహెచ్ఎన్ శారద, సూపర్వైజర్ వెంకటరమణ, అంగన్వాడి సూపర్వైజర్స్, ఏఎన్ఎం కవిత, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అక్షరాభ్యాసం

*గరిడేపల్లి, జూన్ 17, ప్రభాతవార్త :*

మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీ పాఠశాలకు పంపించాలని అంగన్వాడీ కార్యకర్త పోకల వెంకమ్మ కోరారు. మండలంలోని గానుగ బండ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు పిల్లల ఎదుగుదలకు తొలి మెట్టని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు చదువుతోపాటు ఆటపాటలు పిల్ల ఆరోగ్యానికి కావలసిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ అవసరమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు పౌష్టికాహార లోపం లేకుండా ప్రత్యేక శ్రద్ధ ఊహించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన పిల్లలందరినీ వారి తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలకు పంపించి



ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పోకల వెంకమ్మ, అమరవరపు సత్యవతి, జంగం అనిత, ఆయాలు గోవిందమ్మ, నాగమణి తోపాటు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పైసా ఖర్చు లేకుండా సమస్యల పరిష్కారం



*మునగాల జూన్ 17 ప్రభాతవార్త*

రైతులకు పైసా ఖర్చు లేకుండా భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు కోదాడ సూర్యనారాయణ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించిన ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసినటువంటి భూభారతి ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా ఈ నెల 2 నుంచి 17 తేదీ వరకు నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 1517 దరఖాస్తులు రైతుల నుండి అందినట్లు తెలిపారు. మునగాల మండల కేంద్రంలో 145 దరఖాస్తులు అందాయన్నారు. రైతు నుండి అందిన ప్రతి దరఖాస్తుకు పరిష్కారం దొరుకుతుందన్నారు. రైతుల సౌలభ్యం కోసం ధరణి నుండి భూభారతి చట్టాన్ని అమలు చేశారన్నారు. దరఖాస్తులను ఆన్లైన్ చేసి సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తాసిల్దార్ రామకృష్ణారెడ్డి ఆర్ఐ రామారావు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల. కోటేశ్వరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులునల్లపాటి .శ్రీనివాస్ సిపిఎం నాయకులు దేవరం .వెంకటరెడ్డి రైతులు పాల్గొన్నారు.

## ఈనెల 19న వాసాలమర్రి కి మంత్రి రాక



*తుర్కపల్లి, జూన్ 17 ప్రభాతవార్త*

ఈనెల 19న తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు తెలిపారు. మంగళవారం వాసాలమర్రి గ్రామంలో సమావేశ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసాలమర్రి గ్రామానికి 227 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, తహసిల్దార్ దేశ నాయక్, అధికారులు పాల్గొన్నారు

## అమ్మ మాట అంగన్వాడి బాట



*మోటకొండూర్ జూన్ 17 ప్రభాతవార్త*

అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని వర్టూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం నిర్వహించారు పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత గురించి పిల్లలకు మరియు తల్లులకు చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వరాజ్యం సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్స్ పాల్గొనడం పాల్గొన్నారు

## రైతు భరోసా కోసం దరఖాస్తుల స్వీకరణ

*మోటకొండూర్ జూన్ 17 ప్రభాతవార్త*

కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులతో పాటు గతంలో పట్టా పొంది రైతు భరోసా కు దరఖాస్తు చేసుకుని మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల రైతులందరూ ఈనెల 20వ తేదీ లోపు రైతు భరోసా కు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని రమాదేవి మండలంలోని రైతులకు సూచించారు రైతు భరోసా దరఖాస్తు ఫారం తో పాటు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంటు జిరాక్స్ లను మండలంలోని తమ రైతు వేదిక క్లస్టర్ లలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని సూచించారు

# సంక్షేమ వసతి గృహాలను పారదర్శకంగా నిర్వహించాలి

మిర్యాలగూడ, మే 17 ప్రభాతవార్త

పేద,మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత వసతి సౌకర్యాల్ని అందించే ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలనుపారదర్శకంగా నిర్వహించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఎంపికైన నియోజకవర్గ పరిధిలోని అన్నిశాఖల వసతి గృహసంక్షేమ అధికారుల సంఘం కోశాధికారి బైరబోయిన లక్ష్మణ్ అధ్వర్యంలో ఎమ్మెల్యే బిఎల్అర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపిన



అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపుతో పాటు, ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన, మెరుగైన సుచిశుభ్రత గల సన్న బియ్యంతో అందిస్తున్నఅహారాన్ని అందించాలన్నారు. వసతి గృహాలలో విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ద వహించడంతో పాటు, వారి మానసికోల్లాసానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. సంక్షేమ వసతి గృహ అధికారుల సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోవిశ్రాంత ఎబిసిడబ్ల్యూఓ కొణతం చంద్రారెడ్డి, సంక్షేమాధికారులు వెంకటేశ్వర్లు, నుస్రత్అలీ, లక్ష్మయ్య, జానీమియా, సావిత్రి, పార్వతి, సీతా, కవిత, సోమరాజు,నరేష్, మంగమ్మ, సంధ్యారాణి, సతీష్, రామకృష్ణ, మంజుల, స్వాతి, రాకేష్, హరీష్, ఫణికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

సమగ్ర శిశు అభివృద్ధి పథకం ( ఐసిడిఎస్ ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని దామర చర్ల సిడిపిఓ చంద్రకళ అన్నారు. "అమ్మ మాట అంగన్వాడి బాట" అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలకు బలవర్ధకమైన పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందించడంతోపాటు పూర్వ ప్రాథమిక విద్య, బాల్య వివాహాల నిర్మూలన, రక్తహీనత, మాతా శిశు మరణాల తగ్గింపు తదితర సేవలం దిస్తున్న అంగన్వాడీ కేంద్రాలు మనవాడ కేంద్రాలుగా ప్రజలందరి భాగస్వామ్యం తో నిర్వహించి సత్ఫలితాలు పొందాలన్నారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాస



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, తహశీ ల్దార్ గాజుల ప్రమీల, మండల విద్యాధికారి రమావత్ ర వినాయక్ లు మాట్లాడుతూ మూడేళ్ల నుండి ఐదేళ్ల వయసుగల పిల్లలందరూ అంగన్వాడి కేంద్రాల్లో చేరాలని, వారికి పూర్వ ప్రాథమిక విద్యతోపాటు, వారి మానసిక వికాసానికి దోహదపడే పలు ఆటపాటలతో ఎలాంటి ఒత్తిడి భయం లేని స్వేచ్ఛ వాతావరణం లో పిల్లల సమగ్ర వృద్ధి జరుగుతుందన్నారు. ఆంగ్ల మాధ్యమంలో అందించే పుస్తకాలు అందించడంతోపాటు తెలుగు మాధ్యమాన్ని బోధించడం పిల్లలకు ఏకరూప దు స్తులను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదివించి ఆర్థిక ఇబ్బందులు తొలగించుకోవడంతో పాటు ప లు సౌకర్యాలను పొందవచ్చ న్నారు. విద్యారంగం సేవారంగమని, క్రమశిక్షణతో ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పిల్లలకు నాణ్యమైన మెరుగైన విద్యను అందించాలని, అప్పుడే ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీలపై విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ప్రజల్లో నమ్మకం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గోపిశెట్టి మల్లేశ్వరి, అంగన్వాడీ టీచర్లు నేతి శైలజ, మంగమ్మ, సరిత, ఎల్లేశ్వరి, ఫర్వి న్, మంగమ్మ తదితరులున్నారు.

## రైతులకు కేంద్ర పథకాలపై అవగాహన కల్పించాలి



త్రిపురారం. ప్రభాతవార్త:

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లుగా అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో మోర్చా రాష్ట్ర కోశాధికారి కన్మత రెడ్డి అశోక్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చలమల సీతారాం రెడ్డి ల తో కలిసి అమ్మ పేరుతో కృషి విజ్ఞాన కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని వస్తున్న విప్లవాత్మక మార్పులను అందుకొని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సలహా సూచనలతో సమగ్ర వ్యవసాయ పద్ధతులతో ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను ఉపయోగించుకుని తృ ణ ధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సంహిదా న్, ఫసల్ బీమా యోజన తదితర కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోర్చా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం వెంకట్ రెడ్డి, నవీన్ రెడ్డి, సాయన్న గౌడ్, మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జవ్వాది సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్ష,కార్యదర్శులు రెమడాల రమేష్, కొప్పు సోమయ్య, మహేష్, రామకృష్ణ, లింగయ్య, శంకర్, కర్ర జానకి రామ్ రెడ్డి, మధు, శ్రీనివాస్, లోకేష్ తదితరులున్నారు.

## ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం.

త్రిపురారం. ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ వసతి గృహంలో వివిధ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కొరకుదరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వసతి గృహ సంక్షేమ అధికారి మందడి సునీత రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానికంగా ఆమె ఈ మేర కు ఒక ప్రకటన విడుదల చేస్తూ 202520 26 విద్యా సంవత్సరంలో మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు 50 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి, అర్హత గలవారు అవసరమైన ధృవపత్రాలతో వసతి గృహ పని వేళల్లో సంప్రదించాలన్నారు. అదనపు సమాచారం కొరకు 9640 382944 ను సంప్రదించాలన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు సహకరించండి.

త్రిపురారం. ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్య సి ంచే విద్యార్థుల సౌకర్యార్థం దాతలు పలు రకాలుగా సేవలు అందించడం అభినందనీయమని, వారి సేవలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు కృషి చేయాలని మండల విద్యాధికారి రామావత్ రవి నాయక్ అన్నారు. మండలంలోని మాటూరు ప్రాథమికోన్నత పాఠశాలలోని గ్రామానికి చెందిన సిరంగి వెంకటేశ్వర్లు సుమారు 11 వేల రూపాయల విలువ చేసే వంద మంది విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పెన్సిల్స్ తదితర వస్తువులను బహుకరించారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు దాతలు ఇ తోదికంగా విద్యార్థులకు బోధన సామాగ్రిని అందించడం అభినందనీయమని అం దుకు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. దాతలు అందింస్తున్న ప్రోత్సకాన్ని వినియోగించుకొని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. అదేవిధంగా బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నాయి పాలెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసు, మహేందర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులున్నారు.




## ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ, మే 17 ప్రభాతవార్త



డ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ, ఇంగ్లీస్ మీడియంలో ఉచిత విద్య అందిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎడబ్ల్యూఎస్ రాబియా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు ఇస్లాంపుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉర్దూమీడియం 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యనందిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ఫీజులు, డొనేషన్లు లేవని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులందరికి పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫామ్‌లు అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం బడిఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు ఇంటింటికి వెళ్లి విస్తృత ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులందరికి ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయూబ్‌ఖాన్, బాబా, పిఇటి అఫ్రష్, ప్రవీణ్, అతియా, శంషుఉన్నీసా, ఫర్వీన్, రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి: అశోక్



మిర్యాలగూడ, మే 17 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలో విద్య వ్యాపారం విచ్చలవిడిగా కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడం లేదనిబిసి యువజన సంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. మంగళవారం స్థానిక మహాత్మాజ్యోతిరావుపూలే విగ్రహంవద్ద కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలలో ఫీజుల పేరుతోఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని, విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు తొత్తుగా మారి ఏ మాత్రంపట్టించుకోకపోవడం లేదన్నారు. విద్యావ్యాపారాన్ని అరికట్టపోతే ప్రభుత్వ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున అందోళణచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్, గంగాధర్, ఇంద్ర, శంకర్, రమేష్, సైదులు, ఉపేందర్ పాల్గొన్నారు.

## గుర్వయ్య మృతి సిపిఐ పార్టీకి తీరనిలోటు



మిర్యాలగూడ, మే 17 ప్రభాతవార్త

గుర్వయ్య మృతి సిపిఐ పార్టీకి తీరనిలోటని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు.దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామానికి చెందిన పోలేపల్లి గుర్వయ్య అనారోగ్యంతో బాధపడుతూమంగళవారం మృతి చెందారు. గుర్వయ్య పార్థివదేహానికి ఎర్రజెండా కప్పి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు.సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సయ్యద్, మండల కార్యదర్శి దీరావత్ లింగానాయక్,రామలింగం, యాదగిరి, శాంతి, ఉదయ్, కోటయ్య, లక్ష్మయ్యలున్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి రెవెన్యూ సదస్సు.



నేరేడుచర్ల జూన్ 17 ప్రభాతవార్త

భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని నేరేడుచర్ల తహసిల్దార్ సురగి సైదులు అన్నారు,మంగళవారం నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ఆవరణలోనిర్వహించిన రెవిన్యూ సదస్సులో పలువురి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భూమికి సంబంధించిన ఏ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ నెల 3 నుండి 18 వరకు భూభారతి రెవెన్యూ సదస్సులునిర్వహించనున్నట్లు, ఈనెల 18న చివరి రోజు మండలంలోని దిర్శించర్ల గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు రైతులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని ఆయన కోరారు, మండలంలో ఆయా గ్రామాల్లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులకు రైతుల నుండి మంచి స్పందన లభించిందని పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మోనిక, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ళ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మాజీకౌన్సిలర్ రణపంగా నాగయ్య, నాయకులు, రైతులు పాల్గొన్నారు

## ప్రజలపై భారం మోపుతున్న పాలకులు



గరిడేపల్లి, జూన్ 17, ప్రభాతవార్త :

అధికారంలోకి వచ్చిన పాలకులందరూ ప్రజలపై ఎప్పటికప్పుడు ఆర్థికమైన భారాలను మోపుతున్నారని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ ఆరోపించారు. గరిడేపల్లి లో మంగళవారం జరిగిన సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టులు బలహీన పడటం కారణంగానే పాలకులు ప్రజలపై ఇష్టానుసారం ఆర్థిక భారాలను మోపుతున్నారని ఆయన ఆరోపించారు. కమ్యూనిస్టులు బలంగా ఉంటే ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతారని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని కోరారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ని 100 శాతం అమలయ్యే విధంగా చూడాలని, ఇప్పటికీ చాలామంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ కాలేదని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతాంగానికి అందించే సబ్సిడీలను ఎత్తివేస్తున్నారని, పంటలకు ఉపయోగించే ఎరువుల ధరలను విపరీతంగా పెంచారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగానికి నాణ్యమైన వరి విత్తనాలను , పంటలకు అవసరమయ్యే ఎరువులను సబ్సిడీపై అందించి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఆయన తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు వేల కోట్ల రూపాయలను అందిస్తూ రైతులకి కేవలం రెండు వేల రూపాయలతోనే రైతాంగానికి న్యాయం చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి వ్యవసాయ రంగాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, అంబటి బిక్షం, యానాల సోమయ్య, బొల్లెపల్లి శ్రీనివాస్, మండవ సైదులు, సుందరి వీర రాఘవయ్య, సారెడ్డి సైదిరెడ్డి, శ్యామ కుమారి, సైదులు, భాష, సకినాల వీరయ్య, బాబు, సైదులు, వెంకన్న, లక్ష్మయ్య, మట్టయ్య, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ పాఠశాలలో అడ్మిషన్ల ఎంపిక

హుజూర్ నగర్ టౌన్, జూన్ 17, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోని హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ పాఠ శాల లో 202526 విద్యా సంవత్స రం కు గాను 4వ తరగతిలో ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యా ర్థుల కు పట్టణం లోని ఎన్ ఎస్ పి క్యాంపు లో ఉన్న ఉన్నత పాఠ శాల లో ఈనెల 19వ తేదీన గురువారం ఉదయం 10 గంట లకు ఎంపిక పోటీలు నిర్వహిస్తు న్నట్లు ఎంఈ ఓ సైదానాయక్ మంగళ వారం తెలిపారు. ఈ మండల స్థాయి లో ఎంపికైన విద్యార్థులకు ఈనెల 23 నుంచి 26 వరకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహి స్తామన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులు జులై 1 నుంచి 5 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీ ల్లో పాల్గొం టారని తెలిపారు రాష్ట్రం లోని హకీంపేట్, కరీంనగర్, ఆదిలా బాద్ లోని స్పోర్ట్స్ పాఠశాల లో బాల, బాలి కలకు చెరో 20 సీట్లు ఉంటాయని తెలిపారు. ఈ ఎంపి క కోసం విద్యార్థులకు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ జంప్, బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగు, 6 శ్రీ 10 మీటర్ల షటిల్ రన్, మెడికల్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఎత్తు, బరువు ఫిజికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే ఈ పోటీలో పాల్గొనే విద్యార్థులు 0109 2016 నుంచి 3082017 మధ్య జన్మించిన వారై ఉండి 8 నుంచి 9 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలన్నా రు. విద్యార్థులు ఆన్ లైన్లో తమ వివ రాలను నమోదు చేసుకోవాల న్నారు ఈ ఆవకాశాన్ని అన్నీ పాఠశాల ల యాజమాన్యాలు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు.

## మౌలిక సదుపాయాల కల్పనకే మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక

. నేరేడుచర్ల జూన్ 17 ప్రభాతవార్త



మున్సిపాలిటీలలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన కోసమే100 ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యడవల్లి డవల్లి అశోక్ రెడ్డి అన్నారు, 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 16వ రోజు మంగళవారం స్థానిక 2వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ100 ప్రణాళికలో ప్రతి వార్డులో మురుగు కాలువలను శుభ్రం చేయనున్నట్లు, మంచినీటి ట్యాంకులను పరిశుభ్రం చేసి ప్రజలకు కావలసిన సౌకర్యాలపై సర్వే చేయనున్నట్లు పేర్కొన్నారు, అనంతరం తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ విధానం డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు, మురుగు కాల్వలు పూడికలు తీసి, దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రెయింగ్ చేయించారు నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు ఏర్పాటు చేయుటకు వీధి వ్యాపారులకు లకు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు లు సర్వే నిర్వహించారు, వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా చేసే నీటి ని క్లోరిన్ పరీక్షలు చేశారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘ సభ్యులు, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు

## పులగంబండతండ లో సామూహిక అక్షరాభ్యాసం



నేరేడుచర్ల జూన్ 17 ప్రభాతవార్త

నేరేడుచర్లమండలంపులగంబండ తండ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అద్వర్యంలో 3,4 సంవత్సరాల పిల్లలకు సాముహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు, అనంతరం వర్క్ బుక్స్, ఆటలు, పాటలు, ప్రీస్కూల్ గురించి తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు శ్రీధర్. వీర ప్రసాద్. కార్యదర్శి అరుణశ్రీ అశా జ్యో తి. అంగన్వాడి టీచర్ అర్ సైదమ్మ ఆయా కమిలి పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు




## అరెస్టులతో కార్మిక ఉద్యమాన్ని ఆపలేరు

హుజూర్ నగర్ టౌన్, జూన్, ప్రభాతవార్త:



పోలీసు అరెస్టులు నిర్బంధాల తో కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ మహా ధర్నాకు తరలి వెళుతున్న కార్మిక నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసిన సందర్భంగా పోలీస్ స్టేషన్లో నిరసన తెలిపి మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు,ఉద్యమాల తో సాధించిన కార్మిక చట్టాలను కేంద్రం రద్దు చేయడానికి ప్రయ త్నిస్తుందని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశా త్తు లేదా సహజ మరణం పొందితే వారికిచ్చే క్లైములు ప్రభుత్వం చెల్లించ కుండా భీమరంగా నికి అప్పజెప్పే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. తమకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడు తున్న కార్మికులను అణచివెయ్యాలని చూడటం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఏఐటియూసి నియోజకవర్గం అధ్యక్షులు ఇందిరాల వెంకటేశ్వర్లు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి ప్రసాదు మండల అధ్యక్షుడు ముడుసు పాపారావు, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జక్కు ల రమణ, తదితరులు పాల్గొ న్నారు

## అంగన్వాడీలో సామూహిక అక్షరాభ్యాసం

హుజూర్ నగర్ టౌన్, జూన్ 17, ప్రభాతవార్త :



అంగన్వాడీల బడిబాట కార్యక్రమం లో భాగంగా హుజూర్ నగర్ పట్టణ పరిధి లోని లోని 9వ అంగన్వాడీ సెంటర్లో మంగళవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ చిన్నారులకు ఆటపాటలతో ప్రీ ప్రైమరీ విద్యా బుద్ధులను నేర్పుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్ల లో విద్యనభ్యసించిన చిన్నారి విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సరళ కుమారి, నసీమా, రంగమ్మ, షహజాదీ బేగం, చిన్నారులు, తల్లులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పాలస్తీనాకు అండగా నిలబడదాం

హుజూర్ నగర్ టౌన్, జూన్ 17, ప్రభాతవార్త :




ఇజ్రాయిల్ దేశం పాలస్తీనా పై యుద్ధం చేస్తూ అమాయ కులను చంపుతూ ఆ దేశాన్ని నాశనం చేయాలని చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకొని పాలస్తీనా దేశానికి అండగా నిలబడదామని ఇస్కాఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.వి.దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం ఇక్కడ నిర్వహించిన పాలస్తీనా సంఘీభావ సభలో మాట్లాడుతూ ఇజ్రాయిల్ దేశం యుద్ధోన్మాదంతో పాలస్తీనా దేశాన్ని, అక్కడి ప్రజలను నామరూపాలు లేకుండా చేస్తున్న ప్రయత్నాలను అంతర్జాతీయ శాంతి సంస్థలు, మేధావులు శాంతికాము కులు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇజ్రాయిల్ దాడి వల్ల ఇప్పటివరకు పాలస్తీనా లో అమాయకులైన 50 వేల మంది ప్రజలు చనిపోయారు అన్నారు. అంతర్జాతీయ సమాజం పాలస్తీనాకు అవసరమైన ఆహార , నిత్యవసర వస్తువులు, వైద్య బృందంతో పాటు మెడికల్ సామాన్లు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లి వెంకటరెడ్డి, మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో జరిగే యుద్ధాలకు ప్రధాన కారణం అగ్రరాజ్యమైన అమెరికా ఆదిపత్య ధోరణి అన్నారు. దేశాల మధ్య వివాదాలు విభేదాలు సృష్టించి తాము తయారుచేసిన ఆయుధాలను అమ్ముకునే కుటిల ప్రయత్నం అమెరికా చేస్తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు శీలం శ్రీను, నాయకులు హుస్సేన్, జక్కుల వెంకటేశ్వర్లు, వెంకటి, ఇతర నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు

# దివ్యాంగులకు ఉజ్వల భవిష్యత్తు

రాజాపేట, జూన్ 17 ప్రభాతవార్త

ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ డే, బాలిక విద్య – కార్యక్రమం మంగళవారం మండలంలోని కుర్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. విభిన్న దివ్యాంగులను, బాలికలను గుర్తించడం వారిని పాఠశాలలో చేర్పించడం ముఖ్య ఉద్దేశమని,రాజ్యాంగం ప్రకారం ప్రతి విద్యార్థికి చదివే హక్కు ఉందని చదవాల్సిన అవసరం అందరికీ ఉందని, సాధారణ పిల్లలతో పాటు వైవిధ్య సామర్థ్యాలున్న దివ్యాంగులను ఒకే పాఠశాలలో చేర్చి, సమాజంలో సమగ్రంగా ఏకీభవించేలా తీర్చిదిద్దాలని, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ ద్వారా మాత్రమే వారు సాధారణ సమాజంతో సర్దుబాటు చేసుకోగలరని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ పెసరు లింగారెడ్డి తెలిపారు. దివ్యాంగులు మనలో భాగమని సమానమైన విద్యా అవకాశాలు కల్పించాలని మనలో ఒకరిగా గుర్తించాలని రోజువారితో కొంత సమయమైనా గడపాలని వారి వారి స్థాయిలకు తగ్గట్టుగా మాట్లాడించాలని వారితో స్నేహభావంతో ఉండాలని తోటి విద్యార్థులను మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను, తల్లిదండ్రులు కూడా దివ్యాంగుల పట్ల వివక్షత వహించరాదని వారికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలని రాజాపేట మండలం విద్యాధికారి చందా రమేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న సేవలను వినియోగించుకోవలసిందిగా దివ్యాంగులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని ప్రభుత్వం వారు కల్పిస్తున్న ప్రత్యేక అవసరాలు గల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సేవలు వినియోగించుకోవాలని దానిలో భాగంగా కుర్రారం పాఠశాల కు కేటాయించబడిన శివరాజు యొక్క సేవలు అద్వితీయమని ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. కోటి రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం నియమించబడిన ఉపాధ్యాయుడు శివరాజు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు కల్పిస్తున్న సదుపాయాల గురించి వివరిస్తూ ప్రత్యేక ఉపాధ్యాయుల ద్వారా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వనరుల గదిలో దివ్యాంగులకు బోధించడం జరుగుతుందని, ప్రత్యేక బోధనోపకరణములను ఉపయోగించి పాఠ్యాంశములను వివరించడం జరుగుతుందని,విద్యాభివృద్ధిని వ్యక్తిగత అభివృద్ధిని జ్ఞానాభివృద్ధిని ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందని,దివ్యాంగుల



సర్వతోముఖాభివృద్ధికి అన్ని విధాలుగా సహాయం అందించడం జరుగుతుందని,రీడర్ అలవెన్సులు ఎస్కార్ట్ అలవెన్సులు, రవాణా ఖర్చులు, స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ,బిహేవిరల్ మోడిఫికేషన్ థెరపీ, సెన్సరీ ఇంటిగ్రేషన్ తెరపి,సోషల్ ఎమోషనల్ డెవలప్మెంట్, పరీక్షలలో సహాయకుల ను ఏర్పాటు చేసి పరీక్షలు రాయించడం, పరీక్షలలో ఉత్తీర్ణత మార్కులను తగ్గించడం, ప్రత్యేక స్కాలర్షిప్పు పొందేలా ప్రోత్సహించడం, జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి ప్రత్యేక క్రీడా పోటీలకు ప్రోత్సహించడం, ప్రత్యేక వ్యక్తిగత విద్యా ప్రణాళికను రూపొందించడం, సహాయ ఉపకరణాలను ఉచితముగా అందించడం, విభిన్న ప్రతిభావంతుల తల్లిదండ్రులకు గైడ్ అండ్ కౌన్సిలింగ్ నిర్వహించడం, స్థాయిని బట్టి ఒకేషనల్ విద్య వైపు ప్రోత్సహించడం మొదలైన ఎన్నో ప్రత్యేక సదుపాయాలు గలవని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహులు, దివ్యాంగ పిల్లలు వారి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## పరిశుభ్రతతోనే ఆరోగ్యం



ఆలేరు జూన్ 17 ప్రభాతవార్త

పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామని సామాజిక కేంద్రం సూపరిండెంట్ వైద్యాధికారిని డాక్టర్ స్వప్న రాథోడ్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో మునిసిపల్ పారిశుద్ధ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, కార్మికులకు బిపి, షుగర్, రక్తం, కంటి పరీక్షలు, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ బెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, మేనేజర్ జగన్ మోహన్,బిల్ బిల్ కలెక్టర్ ఏలీయా, ప్రసాద్, పరమేష్, రవి, నాగేందర్ బాబు, డాక్టర్ లు కాటం రాజు,సమీరా, తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ఆలేరు జూన్ 17 ప్రభాతవార్త

ఈ నెల 18,19,20 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని వివేకానంద యోగ శిక్షకులు బండి రాజుల శంకర్ అన్నారు . మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మూడు రోజులు ఉచిత యోగ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఈనెల 18 నుండి 20 వరకు ప్రతిరోజు ఉదయం ఆరు గంటల నుండి ఏడున్నర గంటల వరకు తరగతులు ఉంటాయనిఆసక్తి ఉన్న స్త్రీలు, పురుషులు 12 సంవత్సరాలు నిండిన బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జనగాం ఉపేందర్ కి సన్మానం...

.ఆలేరు జూన్ 17 ప్రభాతవార్త

ఆలేరు మండలం కొల్లూరి గ్రామానికి చెందిన జనగాం ఉపేందర్ రెడ్డి



ఇటీవల టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నికవ్వడంతో మంగళవారం రోజున హైదరాబాదులో ఎం పి చామల కిరణ్ కుమార్ రెడ్డి శాలువా తో ఘనం గా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని పిలుపునిచ్చారు. రైతు భరోసా నిధులు రైతు ఖాతాలలో జమ అవ్వడంతో రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

## పాముకుంటలో ఎగ్ బిర్యానీ మెనూ ప్రారంభం



రాజాపేట, జూన్ 17 ప్రభాతవార్త

పాముకుంట గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలు 1, 2 కలిసి ఒకే చోట ఎగ్ బిర్యానీని అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు వండిపెట్టి లాంచింగ్ చేసారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శాంత, కళ్యాణి మాట్లాడుతూ తల్లులందరూ మూడు సంవత్సరాల పూర్తయిన పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని అంగన్వాడీ సేవలను గర్భిణీ బాలింతలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, తల్లులు, పిల్లలు, ు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

తుర్కపల్లి, జూన్ 17 ప్రభాతవార్త



వ ు ం డ ల ం లో అర్హులైనటువంటి పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో సిపిఐ మండల మహాసభను నాగపురి నరసింహా వసంతల అధ్యక్షతన నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 సంవత్సరాల్లోకి అడిగి పెడుతున్న కమ్యూనిస్టు పార్టీ నాటి నుండి నేటి వరకు ప్రజల ప్రక్షాళన నిలబడి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్పోరేట్ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. అర్హులందరికీ పథకాలు అమలు చేయడానికి సిపిఐ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. అనంతరం మండల కార్యదర్శిగా సిల్వేరు దుర్గయ్యను, సహాయ కార్యదర్శిగా గుంటుపల్లి సత్తయ్యను ,16 మంది మండల కౌన్సిల్ సభ్యులు, 9 మంది మండల కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు గ్రామాల దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యుడు కల్లెం కృష్ణ, మహిళా సామాజిక జిల్లా ప్రధాన కార్యదర్శి బండి సంజమ్మ, మండల కార్యదర్శి సిల్వర్ దుర్గయ్య, నాయకులు గుంటుపల్లి సత్తయ్య, వల్లభ భగవంతు, పూరుమాని వసంత, కొండ అంజమ్మ పాల్గొన్నారు

## ఇందిరమ్మ పేదింటి కల నెరవేరింది



తుర్కపల్లి, జూన్ 17 ప్రభాతవార్త

ఇందిరమ్మ పేదింటి కల నెరవేరిందని ఓ బి సి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్దిదారుల ఇంటి వద్ద మగ్గ పోశారో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనురాధ, గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ ఎరుకల వెంకటేష్ గౌడ్, ధ్యాన బోయిన మల్లేష్ ధ్యాన బోయిన బొందయ్య, దేవరుప్పల బాలయ్య, ధ్యాన బోయిన కరుణాకర్, ప్రవీణ్, కరోబార్ ఎరుకల స్వామి గౌడ్ పాల్గొన్నారు

# 977 దరఖాస్తులు వచ్చాయి

రాజాపేట, జూన్ 17 ప్రభాతవార్త

రాజపేట మండలంలో భూభారత్ రెవెన్యూ సదస్సులో మంగళవారం రోజు ముగిసాయి. మంగళవారం పారుపల్లి గ్రామంలో తహసిల్దార్ ఇందిరాకర్ అనిత బృందం కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు ఈ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో సద్వినియోగం చేసుకొని తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు అందజేసి రసీదులు పొందారు. ఈనెల 3వ, తేదీ నుండి తాసిల్దార్, నాయబ్ తహసిల్దార్ రెండు బృందాలుగా ఏర్పడి గ్రామసభలు నిర్వహించారు. 10 గ్రామాలలో తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత బృందం రెవెన్యూ సదస్సులో పాల్గొనగా, 9 గ్రామాలలో నాయబ్ తహసిల్దార్ షేరి వెంకటేశ్వర్ రెడ్డి బృందం భూభారతి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 19 గ్రామాలలో 977 దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ ఇందిరాకర్ అనిత తెలిపారు. ఏ ఆర్ ఐ నర్సింలు, జూనియర్ అసిస్టెంట్ లు రాజశేఖర్, ఆనంద్ కుమార్, సురేఖ, రికార్డు అసిస్టెంట్ కే. శీను, బీ. లక్ష్మి శ్రీ, భూభారతి ఆపరేటర్ కే. చంద్రశేఖర్ , ఔట్సోర్సింగ్ శ్రీనివాసు, నాయబ్ తాసిల్దార్ బృందంలో ఎమ్మార్ఐ సీనియర్ అసిస్టెంట్ ఎస్పి రమేష్, ఎం. పి. ఎస్. ఓ. ఈ. శ్రీకాంత్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వి ఉపేంద్ర, రికార్డ్ అసిస్టెంట్ ఏ. రవీందర్, రికార్డ్ అసిస్టెంట్ కే. సరస్వతి, టైపిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ ఎస్. రాజశేఖర్, అవుట్సోర్సింగ్ జి. స్వామి తదితరులున్నారు.

## సింగారం పాల సొసైటీ చైర్మన్ గా గుర్రాల రాజు

రాజాపేట, జూన్ 17 ప్రభాతవార్త



రాజాపేట మండలం సింగారం గ్రామంలోని మదర్ డైరీ పరిధిలోని పాల సొసైటీ చైర్మన్ ఎన్నిక మంగళవారం జరిగింది. చైర్మన్ గా గుర్రాల రాజు ఏకగ్రీవంగా రెండోసారి ఎన్నుకున్నారు. నూతన డైరెక్టర్లుగా సింగరి పోచయ్య, మన్నె శ్రీనివాస్, మన్నె మధు, బోనాల నరసింహులు లను ఓటర్లైన పాడి రైతుల సమక్షంలో ఎన్నిక జరిగింది.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

*సూర్యాపేట టౌన్, జూన్17, ప్రభాతవార్త:*



రైతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని ప్రముఖ డాక్టర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో కనివిని ఎరుగని రీతిలో రైతు భరోసా 9 వేల కోట్లను రైతుల ఖాతాలో 9 రోజుల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు కోటి 49 లక్షల ఎకరాల సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని తెలిపారు. రైతుల కోసం రైతు భరోసా, రైతు భీమా రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని 8 లక్షల వేల కోట్ల అప్పుల ఊబి లోకి నెట్టిందని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తూ ప్రజలను ఆదుకుంటుందని స్పష్టం చేశారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలో 50వేల ఉద్యోగాలను అందించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజక వర్గాల్లో విద్యా, వైద్యం కు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలంతా అండగా ఉంటున్నారని తెలిపారు. సన్న బియ్యం పంపిణీతో కొత్త చరిత్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పునాది వేసింది అన్నారు. ఫోన్ టాంపరింగ్ ఈ ఫార్ములా కార్ రేస్ లతో బి ఆర్ ఎస్ పార్టీ సతమతమవుతుందని ఆరోపించారు. టిఆర్ఎస్ త్వరలో రద్దు కావడం జరుగుతుందని లేదా మరో పార్టీలో విలీనం చేయడం ఖాయమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కోట్ల అవినీతి జరిగిందని దానికి నిదర్శనం కిందిస్థాయి ఏఈఈ లే 200 కోట్ల అవినీతికి పాల్పడ్డట్టు ఆధారాలతో సహా బట్టబయలైందని తెలిపారు. సూర్యాపేట జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పటేల్ రమేష్ రెడ్డి పర్యాటక రంగంగా అభివృద్ధి కి కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాకు 10 కోట్లతో ఉండ్రుగొండ పిల్లలమర్రి వంటి పర్యాటక రంగాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం పాటిస్తూ ఎస్సీ ల నుంచి 4 కి మంత్రులుగా చేయడంతో పాటు స్పీకర్ పదవి సైతం ఎస్సి కి కేటాయించిందని అదేవిధంగా డిప్యూటీ స్పీకర్ ఎస్టీల కేటాయించిందని తెలిపారు. 5 ఎమ్మెల్సీలను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సమస్త స్థానం కల్పించిందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెలుగు వెంకన్న, జ్యోతి కరుణాకర్ వల్దాసు దేవేందర్, ఫరూక్, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్ బంటు చొక్కాయ్య, అంజయ్య, పిల్లల రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బోళ్ల తండాలో ప్రాథమిక పాఠశాల పున ప్రారంభం.

*తిరుమలగిరి జూన్ 17 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని, జలాల్పురం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీపీఎస్ బోల్ల తండా ప్రాథమిక పాఠశాలను మంగళవారం నాడు డిప్యూటీ తాసిల్దార్. జాన్ మొహమ్మద్, మండల విద్యాధికారి ఐ శాంతయ్య, వెలిశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల రీ.అశోక్ రెడ్డి, ఆర్ ఐ సుజిత్ రెడ్డి, గ్రామ ప్రజలతో పిల్లల తల్లిదండ్రులతో కలిసి పున ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడం జరుగు తుంది. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని నిర్ణయం తీసుకున్నారు గత మూడు సంవత్సరాలగా మూతపడిన పాఠశాలలు మళ్ళీ రుణపాలమించడం జరిగిందని అధికారులు తెలిపారు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తూ ఇప్పటికే మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో 100!! రిజల్ట్ తీసుకొచ్చి ప్రైవేటు దీటుగా ఉందని వారు తెలిపారు ఇది దృష్టిలో పెట్టుకొని ఇక్కడి తండావాసులు ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని నిర్ణయం తీసుకున్నారు దానితో ఈరోజు పాఠశాలను ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు. గంట ప్రదీప్, సీఆర్పీ రీ. సత్యనారాయణ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పర్యావరణం కాపాడుటలో మా వంతు సహకారం అందిస్తాము

### తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి



**సూర్యాపేట టౌన్, జూన్ 17, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పర్యావరణం కాపాడుటలో మా వంతు సహకారం అందిస్తామని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణంలో భాగం గా పాఠశాలలో పిల్లలచే మొక్కలు నాటించి పిల్లలకు పర్యావరణం పై అవగాహన కల్పించి భవిష్యత్ తరాలకు మనం మట్టి,గాలి, నీరు, కలుషితం కాకుండా చూడాలని ఇవి లేకపోతే మానవుని మనుగడ లేదని, ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ, నీటి నిల్వచేయడం వంటి పలు అంశాలపై అవగాహన కల్పిస్తుడడం అభినందనీయమని అన్నారు. పర్యావరణం పై మక్కువతో మేము కూడా మా వంతుగా మొక్కలు నాటుతూ వాటిని కాపాడుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి హామిద్ ఖాన్, మండల అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, కార్యదర్శి నాగేశ్వరరావు,, జి వెంకటేశ్వర్లు వి రాములు, వి రామ్ రెడ్డి, తప్పెట్ల శ్రీరాములు, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## బడిబాటలో దివ్యాంగ విద్యార్థులు.

### భవిత దివ్యాంగులకు బడిబాట.

*తిరుమలగిరి జూన్ 17 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండల కేంద్రంలోని వనరుల కేంద్రంలోని భవిత బడిబాట కార్యక్రమంలో సందర్భంగా సమ్మిళిత విద్య మరియు బాలికల విద్యా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల బడిలో చేర్పించే కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఐ. శాంతయ్య మాట్లాడుతూ సాధారణ పిల్లలతో పాటు వైవిధ్య సామర్థ్యాలు ఉన్న దివ్యాంగులను ఒకే పాఠశాలలో చేర్చి సమాజంలో సమగ్రంగా ఏకీభవించేలా తీర్చిదిద్దాలని ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు రీడర్ అలవెన్స్,ఎస్కార్ట్ అలవెన్సు, ఫిజియోథెరపీ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.ప.ఉ.ప తిరుమలగిరి దామెర శ్రీనివాసులు, ప్రాథమిక పాఠశాల రీ. అశోక్ రెడ్డి, ఐఇఆర్పి. తి వాణి, ఫిజియోథెరపిస్ట్ పూర్ణచందర్రావు, స్పెషల్ ఎడ్యుకేటర్ పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త



## విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెంపొందుటకు యోగ సాధన ఎంతో అవసరం

*సూర్యాపేట టౌన్, జూన్ 17, ప్రభాతవార్త:*



విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెంపొందుటకు యోగ సాధన ఎంతో అవసరం అని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం యోగా గురువు చాడపాపిరెడ్డి తెలిపారు. ఈ నెల 21 న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మంగళవారం విద్యాభారతి హైస్కూల్ లో విద్యార్థులకు యోగా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థిని విద్యార్థులు సైనసు, ఆస్తమా , ఆయాసం వంటి జబ్బులతో చాలామంది బాధపడుతున్నారు.వీరికి యోగా ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. యోగ ఆసనాల ద్వారా ప్రాణా యామముల ద్వారా పిల్లలో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత కు ఉపయోగ పడుతుందని, ఆత్మవిశ్వాసం, మంచి నిద్ర పెంపొంది శరీరం ఆరోగ్యంగా ఉండి మరుసటి రోజు శక్తివంతంగా తయారవుతారన్నారు. మంచి నిద్రతో పిల్లలు తరగతిలో చదువుపై దృష్టి పెట్టడంతో పాటు ఆటల్లో చురుకుగా పాల్గొంటూ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా భారతి హై స్కూల్ కరస్పాండెంట్ నంద్యాల నరేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ నంద్యాల స్వాతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ ను క్లీన్ చేస్తున్న పారిశుద్ధ కార్మికులు

**తిరుమలగిరి జూన్ 17 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోవంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం 8వ వార్డు అనంతారం జంగాల కాలనీ వాటర్ ట్యాంక్ ను బ్లీచింగ్ పౌడర్ తో క్లీన్ చేయడం జరిగింది. వాటర్ ఇన్ చార్జి లక్ష్మణ్ మరియు బిచ్చు, భిక్షం, లక్ష్మన్, సిబ్బంది పాల్గొన్నారు.స్థానిక 2వ వార్డులో పారిశుధ్య పనులలో భాగంగా డ్రైనేజి క్లీనింగ్ పనులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ అశోక్ రెడ్డి, శానిటరీ ఇన్స్ పెక్టర్లు సైదులు, శోభ, వార్డు ఆఫీసర్లు మన్సూర్, విజయ్, సందీప్, దనమ్మ, నిఖిత, ఏఎన్ ఎం శ్రీలత, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

**తుంగతుర్తి . జూన్ 17. ప్రభాతవార్త** క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ లింగమూర్తి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించి మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలను వివరించారు. నిక్షయ్ శివిర్ 2.0 క్యాంపు ద్వారా గ్రామంలో 21 మందికి నుంచి స్ఫుటం నమూనాలను సేకరించి సిబిఎన్ ఏఏటి ల్యాబ్ కు పంపించామని తెలిపారు. అలాగే 21 మందికి క్షయ నిర్ధారణ పరీక్షలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ లు తాడూరి వెంకన్న,రవికుమార్, వైద్య సిబ్బంది కిరణ్ కుమార్ ,గాజుల సోమన్న, యాదగిరి ,నరసింహా చారి ,ఏఎన్ఎంలు రజిత,నాగలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ వెంకట్ ,ఆశాలు రమా , యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## సామూహిక అక్షరాభ్యాసాలు

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 17 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిడిపివో వెంకటలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రీ ప్రాథమిక విద్య విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని తల్లిదండ్రులు 30 నెల నుంచి 60 నెలలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యాభ్యాసం కోసం పంపించాలని కోరారు. ఇక్కడ విద్యార్థులకు విద్యతోపాటు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో భాగంగా 5వ అంగన్‌వాడీ సెంటర్‌లో ఊరె వెంకయ్య ఇందిర దంపతులు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అలాగే గత సంవత్సరంవిద్యాభ్యాసం పూర్తి చేసుకున్న 60 మంది పిల్లలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సోవమ్మ, సునిత, అంగన్‌వాడీ టీచర్లు ఇట్టిమళ్లరేణుక, మీసాల నాగమణి, ఆకుల రజిని, గోవర్ధన, అక్కమ్మ, లక్ష్మికుమారి, జీవమ్మ, తిరుపతమ్మ, వాసవి క్లబ్, వాసవి వనితాక్లబ్ లెజెండ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు కరా లపాటి పాపారావు, పొలిశెట్టి ఝాన్సీరాణి వెంకటేశ్వర్లు, వీరవెల్లి వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి ప్రవల్లిక హరీష్, శ్రీను, రాంనరేష్, గణేష్, పలువురు పాల్గొన్నారు.

## పద్మావతి జన్మదినం సందర్భంగా పూజలు

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 17 ప్రభాతవార్త*



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సతీమణి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మా వతిరెడ్డి జన్మదినం పురస్కరించుకొని మంగళవారం కాంగ్రెస్ పట్టణ కమిటి ఆధ్వర్యంలో కోదాడరోడ్డులో ఉన్న అభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు కుంకుమాభిషేకం, అన్నప్రసాద వితరణతోపాటు భారీ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టడం జరిగింది. ఈ కార్య క్రమంలో భాగంగా పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మావతి అమ్మ భగవంతుని ఆశీస్సుల తో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని పూజలు చేశామనా న్నరు. కాంగ్రెస్ పట్టణ పార్టీ తరపున పద్మావతిరెడ్డికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార ్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సాముల శివారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, జకు ్కల మల్లయ ్య, ఒరుగంటి నాగేశ్వరరావు, ఎర్రంశెట్టి పిచ ్చయ ్య, అబ్దుల్ మజీద్, మేళ్లచెరువు ముక ్కంటి, కోడి ఉపేందర్‌యాదవ్, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ెైదామే ్రీ, జక్కుల వీరయ ్య, పల్లపు వెంకటేశ్వర్లు, వల్లపుదాసు కృష్ణ, తేజావత్ రవినాయక్, సైదులునాయక్, బెల్లంకొండ శ్రీనివాస్, పోతుల జ్ఞానయ్య, గొట్టెముక్కల రాములు, పాశం కోట మ్మ, చప్పిడి సావిత్రి, ముశం సత్యనారాయణ, హనీఫ్, కస్తాల దిల్, రాయల వెంకటేశ్వర్లు. పల్లపు వెంకటేశ్వర్లు, కొత్తూరు క్రాంతికుమార్, పాశం రామరాజు పా ల్గొన్నారు.

మహిళ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలోని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి పద్మావతిరెడ్డి అమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్‌ను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి, బచ్చలకూరి రజిత, పాశం కోటమ్మ, పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 17 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గల చైతన్య హైస్కూల్ నందు చైతన్య ఓపెన్ స్కూల్‌ను మంగళవారం చైతన్య హైస్కూల్ చైర్మన్ యల్లారెడ్డి కరపత్రాలు ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన వారు టెన్త్, ఇంటర్ విద్య ఓపెన్‌స్కూల్‌లో పూర్తి చేయవ చ్చని అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు సెల్: 990808196 లేదా 9000001009 నెంబర్లకు కాల్ చేసి సమాచారం తెలు సుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఎస్. భిక్షం, డైరెక్టర్ వి. గోవిందు, ఉపాధ్యాయ

## క్రీడా పాఠశాలల్లో చేరేందుకు ఎంపిక అర్హతను సాధించాలి

*మేళ్లచెరువు జూన్ 17 ప్రభాతవార్త*



మండలంలోని అన్ని గ్రామా లలో గల ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం జరిగిన బడిబాట కార్యక్రమాలలో విలీన విద్య, బాలికల విద్య కార్యక్రమంలో పాల్గొన్న మండల విదా ్యధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి విద్యార్థిని, విద్యార్థులుప్రవేశమునకు ఎంపిక అర్హతను మన మండల విద్యార్థులు అధిక సంఖ్యలో సాధించాలని కోరారు. ఈనెల 19వ తేది గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 10గం.లకు మండలస్థాయిలో ఎంపిక నిర్వహిస్తామని, మండలంలోని అన్ని గ్రామాల్లో 3వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులంతా క్రీడాపాఠశాల ఎంపికలో పాల్గొని అర్హత సాధించాలని కోరారు. మండలస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ఈనెల 23వ తేది నుంచి 26వ తేది వరకు జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు ఉంటాయని తదుపరి జిల్లాస్థాయిలో ఎంపికైన వారికి జూలై 1 నుంచి 5వ తేది వరకు రాష్ట్ర స్థాయిలో ఎంపిక పోటీలు ఉంటాయని వివరించారు. బాలికలు, బాలురు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ ్స, స్టాండింగ్ జంప్, బ్రాడ్ జంప్, 800 మీటర్లు పరుగు, 6- 10 మీటర్ల షటిల్ రన్, మెడికల్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఎత్తు, బరువు, ఫిజికల్ పరీక్షలు నిర్వహిస్తామని, మొత్తంమీద 9 విభాగాలలో మార్కులు సాధించిన వారికి ప్రవేశం లభిస్తుందని అన్నారు. 3వ తరగతి పూ ర్తి చేసిన విద్యార్థులు 1-9-2016 నుంచి 31-8-2017 మధ్యలో జన్మించి ఉండాలని, ఎత్తు 127 నుంచి 147 సెంటీమీటర్లు మధ్య కలిగి ఉండాలని, బరువు 24 కేజీల నుంచి 33 కేజీలలోపులో ఉండాలని, ఈ అవకాశములను 3వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. ఈ కార్య క్రమాలలో అన్ని గ్రామాల ప్రధానోపాధ్యాయలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మై హోంను అభినందించిన మంత్రి ఉత్తమ్



*మేళ్లచెరువు జూన్ 17 ప్రభాతవార్త*

మండలంలోని గ్రామాల అభివృద్ధికి సహాయ సహకారములు అందిస్తున్న మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ యాజమాన్యంను నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభినందించారు. మంగళవారం హైద్రాబాద్‌లో జరిగిన గ్రామీణ అభివృద్ధి సమావేశంలో కార్పొరేట్ సోషల్ రెస్పారెన్ ్సబి లిటి కార్యక్రమాలలో భాగంగా మహా సిమెంట్ వారు వేపలమాధారం గ్రామ అభివృద్ధికి రూ.10 లక్షలు, వెంకటరామాపురంలో ఆర్‌వో వాటర్‌ప్లాంట్‌కు రూ.7లక్ష లు విరాళం చెక్కులను మంత్రి ఉత్తమ్ చేతుల మీదుగా వేపలమాధారం కార్యదర్శి పందిళ్లపల్లి గురవారెడ్డి, వెంకటరామాపురం కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్‌ల కు అట్టి చెక్కులను అందజేశారు. ఈ కార ్యక్రమాలలో పరిశ్రమ అధికారులు మునగాల రామమోహనరావు, నందనముడి శ్రీనివాసరావు, వేపలమాధారం మాజీ సర్ప ంచ్‌లు బోగాల మోహనరెడ్డి, సోమనబోయిన సునీత బాలరాజుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు



*మేళ్లచెరువు జూన్ 17 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయ ణములు, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజకుమార్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచారు ్యలు, చెట్లూరి వాసు దేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక

*చిలుకూరు జూన్ 17 ప్రభాతవార్త*

202526 విద్యా సంవత్సరానికి గాను హకీంపేట నగర్ అదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో మూడవ తరగతి పూర్తయిన విద్యార్థులు 4వ తరగతి క్రీడా పాఠశాలలో ప్రవేశానికి 19,6,2025గురువారం ఉదయం 10 గంటలకు చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఎం గురవయ్య తెలిపారు. ప్రతి విద్యార్థి 1,9,2016మరియు 31,8,2025 మధ్య జన్మించిన వారే అర్హులన్నారు. మండలంలో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పుట్టినరోజు వేడుకలు



*అనంతగిరి జూన్ 17 ప్రభాత వార్త:*

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కేకు కట్ చేసి పార్టీ నాయకులకు ఒకరికి ఒకరు తినిపించారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నాయకత్వంలోనియోజకవర్గం ప్రగతి పథంలో ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి, గునుకుల గోపాల్ రెడ్డి, చుండూరి వెంకటేశ్వరరావు, బానోతు బాబు నాయక్, దేగ కొండయ్య, ఈదుల కృష్ణయ్య, గునుకుల స్వరూప వెంకటరెడ్డి, బాబురావు, రమేష్, శ్రీనివాస్ గౌడ్, కిరణ్ రెడ్డి, అశోక్, వెంకటేశ్వర్లు, వీరయ్య సత్యానందం, సత్యనారాయణ, లక్ష్మీ ్మనారాయణ, నరసింహారావు, అంతయ్య కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

*మునగాల జూన్ 17 ప్రభాతవార్త*

కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి పుట్టినరోజు సందర్భంగా కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి. తిరుపతమ్మ సుధీర్ ఆధ్వర్యంలో అనాధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ అభివృద్ధి మంత్రి ఉత్తమ్ ,ఎమ్మెల్యే పద్మావతి తోనే సాధ్యం అని అన్నారు. అభివృద్దే గేయంగా ధ్యేయంగా, నియోజక వర్గ ప్రజలే కుటుంబం గా చూసుకుంటు పనులు నిర్వహిస్తున్నారు అన్నారు. వేల కోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లకే దక్కుతుందన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారన్నారు. నిస్వార్థ నాయకులుగా ప్రజల్లో మనల్ని పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమం లో మునగాల మాజీ ఎంపీటీసీ శ్రీను మార్కెట్ కమిటీ నెంబర్ కాసర్ల. కోటేశ్వరావు ,జి విజయ్ ఎలుగురి నాగరాజు డి శ్రీకాంత్ ఎం శ్రీరామ్ డి సందీప్ మహిమూద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు

*తుర్కపల్లి, జూన్ 17 ప్రభాతవార్త*

ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులు ఇతర వాహనాలు నడిపినచో కఠిన చర్యలు తప్పవని ఎం వి ఐ లు శ్యాం ప్రసాద్, ఇమ్రాన్ లు తెలిపారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో పలు వాహనాలను స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూలు బస్సులను ఫిట్నెస్ చేయించుకోవాలని, ఓవర్ లోడ్ వాహనాలు నడిపినచో జరిమానా విధిస్తామని, రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి ఐ పోలీసులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

*మాడుగులపల్లి, జూన్ 17ప్రభాత వార్త*



దామరచర్ల ప్రాజెక్ట్ పరిధిలోగల, ఆగమోత్కూర్, చిరుమర్తి అంగన్వాడీ కేంద్రాలలో, అమ్మ మాట అంగన్వాడీ బడి బాట కార్యక్రమం లో భాగంగా, మంగళవారం నాడు అంగన్వాడీ సూపర్వైజర్నాగమణి ఆధ్వర్యంలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని, పిల్లలకు, ఆటలు, పాటల ద్వారా విద్యనందించడం జరుగుతుందని, లిటిల్ కిండర్ గార్డెన్, ఎల్ కేజి నుంచి ఒకటవ తరగతి వరకు ఇక్కడే చేర్పించాలని, గర్భిణీ మహిళలకు, బాలింతలకు పౌష్టికాహారం అందచేయడం జరుగుతుందని మహిళలకు తెలియచేశారు. కార్యక్రమం లో వారి వెంట అంగన్వాడీ టీచర్లు నర్సమ్మ, రుద్రమ్మ, వెనకటమ్మ, ఆయా, నిర్మల ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*త్రిపురారం. ప్రభాతవార్త:*



సామాజిక స్థల తో సమాజ సేవే లక్ష్యంగా భాగంగా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకో వాలని "న్యూ లైఫ్ ఫౌండేషన్" చైర్మన్ బాలునాయక్ అన్నారు. మంగళవారం మాటూర్ గ్రామంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంలో 14 మంది వైద్యులు రక్త పరీక్ష, బీపీ, మధుమేహంలతో పాటు కంటి పరీక్షలు, కాలానుగుణమైన వ్యాధులకు వివిధ విభాగాలకు చెందిన నిష్ణాతులైన వైద్యులు460మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బాలు నాయక్ మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన గ్రామానికి సామాజిక సేవా దృక్పథంతో ఏ వో కార్యక్రమాలు చేయాలని తలంపుతో ఫౌండేషన్ స్థాపించి పేదలకు ఉచిత వైద్య శిబిరాల ద్వారా సేవలందించడం సంతోషకరమన్నారు. అందరి సహకారంతో భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరెన్నో చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. గ్రామానికి చెందిన పలువురు ప్రశంసించి

## 14వ వార్డులో వంద రోజుల స్వచ్ఛత



*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 17 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని 14వ వార్డులో వంద రోజుల స్వచ్ఛత– శుభ్రత, అభివృద్ధి కార్య క్రమం మున్సిపాల్టీ ఆధ్వర్యంలో మున్సిపాల్టీ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కోలపూడి యోహాన్‌లు మాట్లాడుతూ వార్డులో మౌలిక సమస్యలైన తాగునీటి సమస్య, వీధి దీపాల ఏరా ్పటు, సిసి రోడ్ల నిర్మాణం విషయంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. వార్డు అధికారుల దృష్టికి సమస్యలను తీసుకు రావడంతో వాటి పరిష్కారంను పొందాలని తెలియజేసి తడిచెత్త, పొడిచెత్త ద్వారా కంపోస్ట్ తయారీ అవగాహన కార్య క్రమం నిర్వహించారు. వార్డులో పచ్చదనం, పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మెరిగ అశోక్, దగ్గుపాటి బాబూరావు, స్థానిక మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## రామారావుగౌడ్‌కు సన్మానం

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 17 ప్రభాతవార్త*



జై గౌడ జాతీయ అధ్యక్షుడు, బిసి సంఘం నాయకుడు వట్టికూటి రామా రావుగౌడ్‌ను పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించిన సందర్భంగా గౌడ సంఘం ఆధ్వ ర్యంలో సంఘ నాయ కులు హైద్రాబా ద్‌లోని ఉస్మానియా యూనివరి ్సటి ముందు ఆయనను మంగళవారం శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కేశగాని నాగేశ్వరరావు, న్యాయవాది తండు ప్రసాద్‌గౌడ్, తండు వెంకన్నగౌడ్, సోమగాని నర్సింహగౌడ్, నాయకులు పాల్గొనా ్నరు.

## ముగిసిన రెవెన్యూ సదస్సులు.తహసీల్దార్

*మాడుగులపల్లి, జూన్ 17ప్రభాత వార్త*



భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు తెలంగాణ ప్రభుత్వం నూతనంగా రూపొందించినభూ భారతి (ఆర్ ఓ ఆర్ 2025) చట్టం అమలులో భాగంగా ఈనెల 3 నుండి 16 వరకు చేపట్టిన రెవెన్యూ సదస్సులు కొత్తగూడెం లో నిర్వహించిన సదస్సుతో ముగిసినట్లు తహసీల్దార్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న రెవెన్యూ గ్రామాలలో, తహసిల్దార్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అధికారుల బృందం ఆయా రెవిన్యూ గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో పి ఓ టి, సాదా బైనామా, ధరణి పోర్టల్ లో దొర్లిన తప్పుల సవరణ తదితర పలు అంశాలతో, దరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు. ఆ దరఖాస్తులను అంశాల వారీగా క్రో డికరించి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వాటి పరిష్కారం కొరకుఉన్నతాధికారుల కు నివేదించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులలో మొత్తం 1440 దరఖాస్తులు అందినట్లు తహసీల్దార్ తెలిపారు. అయన వెంట అధికారులు, డిప్యూటీ తహసీల్దార్ కత్తుల సైదులు, రెవిన్యూ ఇన్స్పెర్ రేణుక, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ లు రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.

## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం



*మిర్యాలగూడ, జూన్ 17 ప్రభాతవార్త*

రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల రైతుల కోసం స్థానిక రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రెవిన్యూ సదస్సులో సుమారు 270 ఫిర్యాదులను అధికారులు, సిబ్బంది స్వీకరించారు. పట్టా మార్పిడి, నిషేధిత భూముల జాబితా నుండి తొలగించాలని, సాదా బైనామాలను క్రమబద్ధీకరించాలని, ఆర్ఓఆర్, ధరణిలో జరిగిన తప్పులను సరి చేయాలని రైతులు భారీగా వచ్చి దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయక గణాంక అధికారి రవీందర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఎండీ.మతీన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఠాగూర్ రామకృష్ణ.జూనియర్ అసిస్టెంట్ అనిత పాల్గొన్నారు.

## ఇంటింటికి ఇంకుడు గుంటను ఏర్పాటు చేయాలి

*మాడుగులపల్లి, జూన్ 17ప్రభాత వార్త*



మండలంలో, జల్ జీవన్, భగీరధి పథకంలో భాగంగా మండలంలోని తోపుచర్ల గ్రామలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాను సారం నీటి సంరక్షణ కోసం చేపడుతున్న పనులను, పరిశీలించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాలలో ఇంకుడు గుంతలను ఎక్కువ మొత్తంలో ఏర్పాటు చేసి వాటి ద్వారా నీటిని, భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని తెలిపారు. ఆయనవెంటఅధికారులుసంతోష్ కుమార్, ఎంపీ డీవో, ఏపీఓ, ఈసీ సంబంధిత గ్రామాల టిఏ లు యాదగిరి, శ్రీనివాస్, శోభ ఫిల్డ్ అసిస్టెంట్ రాజేశ్వరి, నాగిరెడ్డి, రవీందర్, సరళ, శ్రీనివాస్ రెడ్డి , సరిత, ఎల్లయ్య, సాలయ్య, మొదలగువారున్నారు.

## తల్లాడ మండల టిడిపి అధ్యక్షుడిగా సరికొండ శ్రీనివాసరాజు

*తల్లాడ, జూన్ 17, ప్రభాతవార్త*

తల్లాడ మండల టిడిపి అధ్యక్షుడిగా సరికొండ శ్రీనివాసరాజు ఎన్నికయ్యారు. స్థానిక కేతినేని థియేటర్‌లో మండల కమిటీ నాయకుల మధ్య ఉత్కంఠభరితంగా సాగిన ఈ ఎన్నికలో ఇద్దరు నాయకులు పోటీపడగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పనిచేసిన సరికొండ శ్రీనివాసరాజును మండల పార్టీ అధ్యక్షులుగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటి కార్యదర్శిగా వి.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా రావూరి రవిప్రసాద్, మూకర దోనేష్‌లను ఎన్నుకున్నారు. అలాగే మండల తెలుగు యువత అధ్యక్షులుగా శీలం నర్సిరెడ్డి, కూచిపూడి వెంకటేశ్వరరావు, దూపాటి భద్రరాజు, రామారావు, పోతురాజు కృష్ణ, ప్రసాద్, వెంకటి, నారపోగు ప్రసాద్, ఎస్‌కె. బాబు, చల్లా నాగయ్య, మొక్కా కృష్ణార్జున్, దుగ్గినేని వెంకటేశ్వర్లు, వజీర్‌లు ఎన్నికయ్యారు.

## చౌటుప్పల్



## స్పోర్ట్స్ స్కూలల్లో ప్రవేశాల కోసం మండల స్థాయిలో క్రీడా పోటీలు

*చౌటుప్పల్, జూన్ 17 ప్రభాతవార్త*

రాష్ట్రంలోని క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 19న చౌటుప్పల్ మండల స్థాయి ఎంపిక పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తంగడపల్లి నందు నిర్వహించబడుతాయని ఎంఈఓ ఎలికట్టే గురువారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి ఎంపికలో 3వ తరగతి పూర్తి చేసిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థినీ, విద్యార్థులు తేదీ 1.09.2016 నుంచి తేదీ 31.08.2017 మధ్య జన్మించిన విద్యార్థినీ విద్యార్థులు ఈ ఎంపికలో అర్హులని తెలిపారు. ఎంపికలో పాల్గొనే వారు బోనోఫైడ్, ఆధార్ కార్డు తీసుకుని రావాలని తెలిపారు. ఎంపిక విధానం 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టారస్ట స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్నింగ్ పేటిల్ రన్ మెడిసిన్ బాల్సుట్ వర్టికల్ జంప్, ఫ్లెక్సీబిలిటీ అంశాల్లో టెస్టులు నిర్వహించబడతాయన్నారు. పూర్తి వివరాల కోసం ఫిజికల్ డైరెక్టర్ లింగయ్యను 9949142439కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు.

## అంకిత భావంతో విద్యను అభ్యసించాలి : డిఈఓ సత్యనారాయణ



*చౌటుప్పల్, జూన్ 17 ప్రభాతవార్త*

అంకిత భావం. కఠోరశ్రమ, పట్టుదల, కృషి చేసినట్లైతే అనుకున్న లక్ష్యాన్ని ఫలితాలను సాధించవచ్చని జిల్లా విద్యాధికారి కె.సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని ఆరెగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల నైపుణ్యతను తెలుసుకున్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణ, విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు నల్లెంకి శంకరయ్య, ఉపాధ్యాయులు శ్వేత, విజయ్ ప్రతాప్, నర్సిరెడ్డి తదితరులున్నారు.

## రెవిన్యూ సేవలను పారదర్శకంగా అందించాలి

*. త్రిపురారం.ప్రభాతవార్త:*



రైతులతో పాటు, వివిధ అవసరాల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పారదర్శకమైన రెవెన్యూ సేవలను అందించాలని ఇన్చార్జి జిల్లా అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు ), మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి అన్నారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతి చట్టం అమలు, రెవెన్యూ సదస్సుల నిర్వహణ, రేషన్ కార్డుల పై విచారణ, మంజూరు, కార్యాలయ పని తీరుపై తహసీల్దార్ గాజుల ప్రమీల, ఇతర అధికారులతో సమీక్షించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ ఉద్యోగులు సమయపాలన పాటించి రైతులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలన్నారు. అదేవిధంగా రెవెన్యూ సదస్సులలో వచ్చిన సాదా బైనామా, పి ఓ టి, అనధికారిక ప్రభుత్వ భూముల సాగు, ప్రైవాట్ కబ్జా తదితర సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరిష్కరించేలా అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ శ్రీదేవి, అదనపు రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోష, సీనియర్ అసిస్టెంట్ కల్పన

# అంగన్వాడీల్లో సామూహిక అక్షరాభ్యాసం

*చిట్యాల రూరల్, జూన్ 17, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని వెలిమినేడు, పిట్టంపల్లి, ఆరెగూడెం ఉరుమడ్ల, బొంగోనిచెర్వు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా నూతనంగా అంగన్వాడీల కేంద్రాలలో చేరిన చిన్నారులచేత అంగన్వాడీ టీచర్లు, స్థానిక నాయకులు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారుల చేత పలకలపై అక్షరాలు దిద్దించారు. మూడేళ్లు ఉన్న బాల బాలికలను అంగన్వాడీల్లో చేర్పించాలని, పూర్వ ప్రాథమిక విద్య, అంగన్వాడీలో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, పలు పథకాల గురించి తల్లిదండ్రులకు అంగన్వాడి టీచర్లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెలిమినేడులో జరిగిన కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు సృజనాత్మకత పరిజ్ఞానంతో పాటు పౌష్టికాహారం లభిస్తుందని అన్నారు.





అంగన్వాడీ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. వెలిమినేడు అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు ఆగ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ దంపతులు పలకలు, బలపాలు పంపిణీ చేయగా... బైకాని మాధవి శ్రీశైలం దంపతులు అంగన్వాడీ కేంద్రానికి ప్రీస్కూల్ మెటీరియల్ ను అందజేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం ఆవరణలో మొక్క నాటారు. ఆయా కార్యక్రమాలలో హెచ్ఎంలు పారిజాత, పంతంగి కరుణాకర్ గౌడ్, కే. రేవతి, ధనలక్ష్మి, ఉపాధ్యాయులు వాణి, జయంతి మాల, చేపూరి దయాకర్, చంద్రకళ అంగన్వాడి టీచర్లు నవనీత, కవిత, రేణుక, అండాలు, పద్మ, సునీత, ధనలక్ష్మి, నాగేంద్రమ్మ, పరమేశ్వరి, గంట ధనమ్మ, అంజమ్మ, లలిత, యాదమ్మ, గ్రామస్తులు కాటం సత్తయ్య, దేశబోయిన మల్లేష్, జహంగీర్, బైకానీ అండాలు, ఆయాలు జ్యోతి, ముత్తమ్మ, గర్భిణీలు, బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్పి భూములను పరిశీలించిన సబ్ కలెక్టర్

*హాలియా ప్రభాతవార్త జూన్ 17*



రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో భాగంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మంగళవారం మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో ఎన్ఎస్పీ భూములను పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం కోసం సుమారు 25 ఎకరాల భూమి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో అధికారులు ఎన్ఎస్పీ భూములను పరిశీలించారు. భూముల కోసం ఇప్పటికే రెవెన్యూ అధికారులు మండల వ్యాప్తంగా సర్వే చేస్తున్నారు. ఇబ్రహీంపేట గ్రామ పరిధిలో ఆక్రమిత ఎన్ఎస్పి భూముల వివరాలను సేకరించినట్లు మండల తహసిల్దార్ రఘు తెలిపారు. ఆయనతోపాటు ఆరే నవీన్ సర్వేయర్ పొకల విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఆత్మస్థైర్యానికి స్ఫూర్తి...ఇండియా తొలి మహిళ బస్ డ్రైవర్ సరితా నాయక్

### తెలంగాణ సర్కారు ప్రోత్సాహం మరువలేనిది

*మిర్యాలగూడ, జూన్ 17 ప్రభాతవార్త*

మహిళల ఆత్మస్థైర్యానికి స్ఫూర్తిగా నిలుస్తుంది ఇండియా మొట్ట మొదటి బస్ డ్రైవర్ సరిత నాయక్... ఎక్కడ మారుమూల తండాలో పుట్టి... కుటుంబ పోషణ కోసం ఆటో నడిపి... కొంత మంది పెద్దల సహకారంతో దేశ రాజధాని చేరుకుని... క్యాబ్ డ్రైవర్ గా... ఆపై బస్ డ్రైవర్ గా తర్ఫీదు పొంది... రాష్ట్రపతి చేతుల మీదుగా ఇండియా మొట్టమొదటి మహిళా బస్ డ్రైవర్ గా ప్రశంస అందుకొని... ఆపై స్వరాష్ట్రానికి తిరిగి వచ్చి ఆర్టీసీలో కొలువు కోసం దరఖాస్తు చేసుకోవడం... మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం ప్రభాకర్ ల సహకారంతో ఎలక్ట్రికల్ బస్సు నడిపేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అనుకున్న లక్ష్యం సాధించి ఎందరో మహిళలకు స్ఫూర్తిగా నిలిచింది సరిత నాయక్. మంగళవారం హైదరాబాద్ నుండి మిర్యాలగూడ వరకు ఆర్టీసీ బస్సు ను నడుపుకుంటూ చేరుకోవటంతో ఆమెను చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అభినందించారు. ఈ సందర్భంగా సరిత నాయక్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలోని సంస్థాన్ నారాయణపురం మండలం సిత్య తండాకు చెందిన నిరుపేద కుటుంబంలో ఐదుగురు





ఆడపిల్లల తర్వాత చిన్నదానిగా పుట్టానని, సోదరీల పెళ్లిళ్లు అయిపోయి అత్తవారింటికి వెళ్లిపోవడంతో తల్లిదండ్రుల పోషణ బాధ్యత చేపట్టి గ్రామంలో ఆటో నడిపే దానినని తెలిపింది. అనంతరం గ్రామానికి చెందిన కొందరి పెద్దల సహకారంతో, ప్రోత్సాహంతో ఢిల్లీ వెళ్లి క్యాబ్ డ్రైవర్ గా, ఆపై బస్ డ్రైవర్ గా శిక్షణ పొందినట్లు తెలిపారు. తనతో పాటు రాష్ట్రం నుండి ఐదుగురు శిక్షణకు రాగా తాను ఒక్కదాన్ని సెలెక్ట్ అయినట్టు తెలిపింది. రాష్ట్రపతి చేతుల మీదుగా ఇండియా తొలి మహిళ బస్ డ్రైవర్ గా ప్రశంసా పత్రం అందుకున్న తాను, తిరిగి స్వరాష్ట్రానికి చేరుకొని ప్రజావాణిలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. తన గురించి తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెన్నుతట్టి ప్రోత్సహించి మరో మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకుపోవటంతో స్పందించిన ఆయన ముఖ్యమంత్రి ఆదేశాలతో తనకు ఆర్టీసీలో అవకాశం కల్పించారన్నారు. తెలంగాణ తొలి మహిళ ఆర్టీసీ డ్రైవర్ గా కూడా తనకు గుర్తింపు వచ్చిందన్నారు. మహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, తనలాంటి వారిని వెన్ను తట్టి ప్రోత్సహిస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పొన్నం ప్రభాకర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఆధునిక సమాజంలో మహిళలు దేనికి తీసిపోరని ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే ఇలాంటి లక్షా నైనా సాధించవచ్చు అని సరితా నాయక్ అన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు తొలి మహిళా డ్రైవర్ సరిత నాయక్ కు అభినందనలు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికే రైతు భరోసా

*తుంగతుర్తి . జూన్ 17. ప్రభాతవార్త*



స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్లు దండుకోవడానికి రైతు భరోసా ఇస్తున్నాడని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన రైతుభరోసా.భూమి ఎన్ని ఎకరాలు కలిగి ఉన్న రైతుకు ఇస్తారో చెప్పలేదని అన్నారు.గత యాసంగి పంటకు ఇచ్చినట్టే ఇస్తారా,యాసంగిలో ఇచ్చిన వాళ్ళు పోను మిగతా రైతులకా లేదా ఆ కారులో మిగిలిన వాళ్లకు కాకుండా ఈ వానకాలం సీజన్ కు ఇస్తారా ఇస్తే ఎన్ని ఎకరాలనుండి మొదలు పెట్టి ఎన్ని ఎకరాల వరకు ఇస్తారో స్పష్టంగా ప్రకటించాలి.. ఆలా ప్రకటించకుండా ప్రజలను రైతులను మభ్యపెట్టి స్థానిక ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలని అనుకుంటే తీవ్రమైన తిరుగుబాటు ను ప్రభుత్వం ఎదురుకొక తప్పదని హెచ్చరిక చేస్తున్నామని అన్నారుఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాగానీ రాములుగౌడ్ ,గునిగంటి సతీష్ పాల్గొన్నారు.

## మండల విద్యాధికారికి ఎస్ఎఫ్ఐ వినతి

**ప్రైవేట్ దోపిడి షురూ**

**ప్రైవేట్ విద్యాసంస్థల్లో భారీగా ఫీజులు**

**మల్టీకలర్ బ్రోచర్లతో ప్రచారం**

**స్కూళ్లలోనే పుస్తకాలు నోట్ బుక్స్ కు అమ్మకాలు**

**ఇరుకు గదుల్లో విక్యనీస సౌకర్యాలు కరువు**




**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జూన్ 17:** మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్ కోరే రమేష్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల దోపిడి మొదలైంది ఈ పోటీ ప్రపంచంలో పిల్లల్ని చదివించాలంటే తల్లిదండ్రులకు పెను భారంగా మారింది పక్కవారితో పోటీపడి ఇంగ్లీష్ చదువులు చదివించాలంటే పేదవాడు అప్పులు చేయాల్సిందే ఇదే అదును చేసుకొని ప్రైవేట్ విద్యాసంస్థలు పూర్తిగా విద్యను వ్యాపారం మయం చేసి అందిన కాడికి దోచుకుంటున్నాయి ఒకే గదిలో 40 నుంచి 60 మంది విద్యార్థులను కుక్కుతున్నారు దీంతో విశాలంగా గదులు లేకపోవడం ఆయా పాఠశాలలో కనీస సౌకర్యాలు లేకపోవడం దారుణంగా ఉన్నాయి సదరు పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు ఆ పాఠశాలలోనే సంబంధిత పాఠ్యపుస్తకాలు నోట్బుక్స్ కొనుగోలు చేయాలి బయట దొరకవు అని చెప్తారు ప్రభుత్వ నిబంధనలో ప్రకారం పాఠశాలలో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ విక్రయించారు నిబంధనలు ఉన్నాయని కానీ వారు నేరుగా కాని పాఠశాల టీచర్ల ద్వారా గాని పార్ట్నర్స్ ద్వారా అమ్మకాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి గతంలో అనేక ఘటనలు వెలుగులోకి వచ్చాయి ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ కరువైందని విద్యార్థి సంఘాలు నిలదీస్తున్నారు విద్యాసంస్థల ప్రారంభమయ్యాయి ప్రైవేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేకంగా నిగా పెట్టి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు తిరుమలగిరి మండల కేంద్రంలో సుమారు 6 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి వివిధ గ్రామాల నుండి విద్యను అభ్యసించడానికి స్కూల్ వ్యాన్సు ప్రైవేటు వెహికల్స్ ద్వారా విద్యార్థులు వస్తారు ఇక్కడి ప్రజలు పేద మధ్యతరగతి కుటుంబాలు కలవారు రోజు వారు పనిచేస్తే తప్ప పూట గడవని పరిస్థితి పిల్లల భవిష్యత్తు బాగుండాలని కోరుతూ తమ పిల్లను ఉన్నతమైన చదువులు చదివించడం కోసం తల్లిదండ్రులు ప్రయత్నం చేస్తున్నారు ఇదే అసర గా చేసుకొని ప్రైవేట్ విద్యాసంస్థలు అందిన కాడికి దోచుకుంటున్నారు రకరకాల పేర్లతో ఫీజులను ముక్కు పిండి వసూలు చేస్తున్నారు అడ్మిషన్స్ స్కూల్ ఫీజు ఎగ్జామ్స్ ఫీజు బుక్స్ నోట్ బుక్స్ యూనిఫామ్ ఐడి కార్డ్ ల్యాబ్ లైబ్రరీ అనేక రకాల ఫీజుల పేర్లతో దోపిడీ చేస్తున్నారన్నారు ఇలాంటి పాఠశాలలపై తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వర్షిత్ మహేష్ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు